ప్రజాశక్తి

శుక్రవారం 14 ఫిబ్రవరి 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

వంశీ చుట్టూ ఉచ్చు!

● హైదరాబాద్‌లో అరెస్టుతో వేడెక్కిన రాజకీయం ● పోలీసు యంత్రాంగం అప్రమత్తం

● 144 సెక్షన్, 30 పోలీసు యాక్ట్ అమలు ●

కృష్ణలంక పిఎస్‌లో వంశీ

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

గన్నవరం మాజీ ఎంఎల్‌ఎ వల్లభనేని వంశీ చుట్టూ పోలీసులు ఉచ్చు బిగించారు. వంశీని పోలీసులు హైదరాబాద్‌లో అరెస్టు చేసి గురువారం విజయవాడకు తీసుకువచ్చారు. కృష్ణలంక పోలీస్ స్టేషన్లో విచారించారు. ఈ క్రమంలోనే వంశీ అనుచరులు పెద్ద సంఖ్యలో స్టేషన్ వద్దకు చేరుకున్నారు. వంశీని కలిసేందుకు అనుచరులు చేసిన ప్రయత్నాలను పోలీసులు అంగీకరించలేదు. వంశీని కృష్ణలంక పిఎస్‌లో సుమారు 8 గంటలపాటు పోలీసులు విచారించారు. అనంతరం రాత్రి 9 గంటల సమయంలో విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆ తర్వాత విజయవాడ చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. అయితే సమయానికి రిమాండ్ రిపోర్టు తీసుకురాకపోవడంతో పోలీసులపై న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికలకు కొద్ది నెలల ముందు గన్నవరంలోని టిడిపి కార్యాలయంపై దాడి జరిగింది. ఈ ఘటనకు సంబంధించి వంశీపై కేసు నమోదైంది. ఈకేసు హైకోర్టులో పెండింగ్‌లో ఉండగా, వంశీ గత ఏడు నెలలుగా అజ్ఞాతంలో ఉన్నారు. టిడిపి కార్యాలయంపై దాడి సమయంతో తాను అక్కడలేదని, తనకు దాడి విషయం తెలియదని దాడి ఘటనపై అప్పట్లో ఫిర్యాదుచేసిన ఆ పార్టీ కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్ సత్యవర్ధన్ కోర్టుకు అఫిడవిట్ సమర్పించడంతో కూటమి ప్రభుత్వం, పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ నేపథ్యంలో సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసి బెదిరించి కోర్టులో తప్పుడు వాగ్మూలం ఇప్పించారని ఫిర్యాదుపై పోలీసులు వంశీని అరెస్టు చేశారు. నాన్ బెయిల్‌బుల్ కేసులు నమోదు చేసి హుటాహుటిన హైదరాబాద్ నుండి విజయవాడ తరలించారు. ఈ ఘటనతో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. ఎటువంటి నిరసనలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంది. దీనిలో భాగంగానే మచిలీపట్నంలో వైసిపి కృష్ణాజిల్లా అధ్యక్షులు పేర్ని వెంకట్రామయ్య (నాని)ని గృహ నిర్బంధంలో ఉంచారు. జిల్లా వ్యాప్తంగా సెక్షన్ 30, 144 లు విధించారు. దీంతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది.

144 సెక్షన్ : జిల్లా ఎస్‌పి

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : గన్నవరం మాజీ ఎంఎల్‌ఎ వల్లభనేని వంశీ అరెస్ట్ నేపథ్యంలో కష్ణాజిల్లా పోలీసులు అప్రమత్తమయ్యారు. జిల్లాలో ఎటువంటి శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. వైసిపి కీలక నేతలను హౌస్ అరెస్ట్ చేయటంతోపాటు జిల్లావ్యాప్తంగా 144 సెక్షన్, పోలీస్ యాక్ట్ - 30ని అమలులోకి తీసుకొచ్చారు. ఈ మేరకు ఎస్‌పి ఆర్.గంగాధరరావు ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో ఎటువంటి నిరసనలు, ఆందోళనలకు తావులేకుండా నిషేధాజ్ఞలు విధించినట్లు తెలిపారు.

పేర్ని నాని హౌస్ అరెస్ట్

వంశీ అరెస్ట్ నేపథ్యంలో మచిలీపట్నంలో మాజీ మంత్రి పేర్ని నానిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. బందరు డిఎస్‌పి రాజా తన సిబ్బందితో పేర్ని నాని ఇంటికి వెళ్లి శాంతిభద్రతల నేపథ్యంలో ఇంటి నుంచి బయటకు రావొద్దని సూచించారు. పేర్ని హౌస్ అరెస్ట్‌తో వైసిపి శ్రేణులు పెద్ద సంఖ్యలో ఆయన ఇంటికి చేరుకున్నాయి. పోలీసులు పేర్ని నాని ఇంటి వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

స్వల్పంగా పెరిగిన ఎంఎల్‌సి ఓటర్లు

● ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లో 3,47,116 మంది

● తుది ఓటర్ల జాబితా విడుదల ● 483 పోలింగ్ కేంద్రాలకు 1444 బ్యాలెట్ బాక్సులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

శాసన మండలి ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి ఈనెల 27న జరిగే పోలింగ్‌లో 3,47,116 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈనెల 10వ తేదీ వరకు నమోదు చేసుకున్న తుది ఓటర్ల జాబితాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్.నాగలక్ష్మీ గురువారం రాత్రి విడుదల చేశారు. అయితే గత డిసెంబరు 30 నాటికి ప్రకటించిన జాబితాల ప్రకారం 3,46,529 మంది ఓటర్లు ఉండగా, గత 40 రోజుల కాలంలో నమోదైన నూతన ఓటర్లతో కలిపి 3,47,116 మంది ఉన్నారు. మొత్తంగా 587 మంది పెరిగారు. ఎన్నికలకు సంబంధించి మొత్తం 483 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని ఆమె వివరించారు. మొత్తం ఆరు జిల్లాల కలెక్టర్లు జిల్లా ఎన్నికల అధికారులుగా వ్యవహరించనుండగా, ఆరు జిల్లాల డిఆర్‌ఒలు కూడా సహాయ రిటర్నింగ్ అధికారులుగా పనిచేస్తారు. మొత్తం 21మంది నోడల్ అధికారులను నియమించారు. ఎన్నికల ప్రవర్తనా నియామవళి అమలుకు పర్యవేక్షణ బృందాలను, 24 ఫ్లయింగ్ స్కాడ్‌లను ఏర్పాటు చేశారు. ఈ ఎన్నికలకు 1444 బ్యాలెట్ బాక్సులు అవసరం అవుతాయని నిర్ధారించారు. ఈమేరకు ఆయా పోలింగ్ కేంద్రాలకు పంపుతున్నారు. ఎన్నికల సామాగ్రి తరలింపు ఏర్పాట్లను గుంటూరు ఎసి కళాశాలలో చేస్తున్నారు. మార్చి 3న ఓట్ల లెక్కింపు కూడా ఎసి కళాశాలలోనే జరుగుతుంది.

బరిలో 25 మంది అభ్యర్థులు

- ఐదుగురు నామినేషన్లు ఉపసంహరణ

ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి ఈనెల 27న జరిగే ఎన్నికలకు నామినేషన్ల ఉపసంహరణ గడువు గురువారంతో ముగిసింది. ఐదుగురు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో బరిలో 25 మంది అభ్యర్థులు ఉన్నారు. స్క్రూటినీలో మొత్తం 30 మంది అభ్యర్థుల నామినేషన్లు ఆమోదం పొందగా, గురువారం ఉపసంహరణ గడువు నాటికి ఐదుగురు ఉపసంహరించుకున్నారు. దీంతో రిటర్నింగ్ అధికారులు ఆయా అభ్యర్థుల జాబితాలను విడుదల చేశారు. మేరిగ మోహనరావు, బొట్ల శివసత్యనారాయణ, మంత్రి బాలకృష్ణ, దేగల సైదారాజు, గుడిస రాంబాబు తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నారు.

బరిలో ఉన్న అభ్యర్థులు

కనకం శ్రీనివాసరావు, ఎంఢ్డెడ్డి శివారెడ్డి, గునుకుల వెంకటేశ్వర్లు, గౌతుకట్ల అంకమ్మరావు, కందుల వెంకటరావు, చుండూరు సత్యబాల సుందర రామశర్మ, ఆలపాటి రాజేంద్రప్రసాద్, లగడపాటి వేణుగోపాల్, జూపూడి శ్యాప్రసాద్, మురుకొండ చంద్రశేఖర్, గంటా మమత, కె.ఎస్.లక్ష్మణరావు, గుమ్మా శ్రీనివాసరావు, ఉమర్ భాషా షేక్, తిరువీదుల శారద, వినయ్‌కుమార్ తంబి ఎమ్మిల, గంగోలు శామ్యూల్, అహ్మద్ షేక్, అరిగల శివరామప్రసాద్, రామకోటయ్య మద్దుమల, దారా విక్రమ్, వై.శోభారాణి, రాధాకృష్ణమూర్తి దుక్కిపాటి, అన్నవరపు ఆనంద్‌కిషోర్, దీపక్ పులుగు ఉన్నారు.

ఓటర్ల జాబితా

జిల్లా	పోలింగ్ కేంద్రాలు	పురుషులు	స్త్రీలు	ఇతరులు	మొత్తం ఓటర్లు
ఏలూరు	21	9,867	6,231	1	16,099
కృష్ణా	77	35,321	27,789	4	63,114
ఎన్‌టిఆర్	112	45,525	32,625	13	78,063
గుంటూరు	149	62,549	45,542	18	1,08,109
బాపట్ల	34	15,321	9,167	5	24,493
పల్నాడు	90	37,973	19,261	4	57,238
మొత్తం	483	2,06,456	1,40,615	45	3,47,116

అనుమతి లేకుండానే ఎగ్జిబిషన్ నిర్వహణ

అగ్నిప్రమాదంతో బయటపడిన విఎంసి సిబ్బంది అవినీతి అక్రమాలు

నిగ్గు తేల్చాలని కలెక్టర్, విఎంసి కమిషనర్‌కు మేయర్ లేఖలు

ప్రజాశక్తి - విజయవాడ : విద్యాధరపురం సితారా సెంటర్ (స్టేడియం గ్రౌండ్)లో ఏర్పాటు చేసిన కాశ్మీర్ జలకన్య ఎగ్జిభిషన్ (హ్యాండ్ లూమ్...హ్యాండ్ క్రాఫ్ట్ ఫన్ ఫేర్ ఎగ్జిభిషన్)లో బుధవారం చోటుచేసుకున్న ఘోర అగ్ని ప్రమాదం అధికారుల నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపింది. అంతేగాక విజయవాడ నగర పాలక సంస్థ ఎస్టేట్ ఆస్తుల దుర్వినియోగంపై అంశమూ బయటకు పొక్కింది. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలు నిగ్గు తేల్చి దోషులను కఠినంగా శిక్షించాలని స్వయంగా నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి.... ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్రకు లేఖలు రాయడం అవినీతి వ్యవహారాలను మరోసారి తెరపైకి తీసుకొచ్చినట్లయింది. ఈ లేఖలు తీవ్ర చర్చనీయాంశమవుతున్నాయి. రుసుం రూపంలో విఎంసికి చెందాల్సిన లక్షల రూపాయల డబ్బుకు గండికొట్టి..అధికారాన్ని అండంపెట్టుకొని.కొందరు జేబులు నింపుకున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. ఎగ్జిభిషన్ గడువు గత నెల 31వ తేదీ నాటికి ముగిసిందని తెలిసింది. ఆ తర్వాత ఎటువంటి అనుమతులు లేకపోయినా పది రోజులకు పైగా భారీ స్థాయిలో ఎగ్జిభిషన్‌ను నిరాఘాటంగా నిర్వహిస్తున్నట్లు సమాచారం. అగ్ని ప్రమాదాలు తదితర ఘటనలు జరగకుండా కనీస ప్రమాణాలు పాటించలేదని తెలిసింది. అలాగే విఎంసికి చెందిన ఎస్టేట్ విభాగంతోపాటు వివిధ శాఖల మధ్యలోపించిన సమన్వయంపై ఉన్నత స్థాయి అధికారులు సైతం భగ్గుమంటున్నారు. ఇన్చార్జి ఎస్టేట్ ఆఫీసర్, రీజనల్ ఫైరాఫీసర్, సర్కిల్-1 జోనల్ కమిషనర్ ఈ ఘటనపై మూడు రోజుల్లోపు వివరణ ఇవ్వాలని విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర షోకాజ్ నోటీసు ఇప్పటికే జారీ చేశారు. గడువు ముగిసిన వెంటనే ఎగ్జిభిషన్‌ను అక్కడి నుంచి తొలగించినట్లయితే ప్రమాదం జరిగి ఉండేదికాదని చెబుతున్నారు. గడువు ముగిసినా తిరిగి అనుమతులు తీసుకోకుండా, కనీసమైన ప్రమాణాలు పాటించకుండా

(మిగతా 2లో)

17 ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

ప్రజాశక్తి - గంపలగూడెం : తెలంగాణాకు ఇసుకను అక్రమంగా తరలిస్తున్న 17 ట్రాక్టర్లను పోలీసులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. గంపలగూడెం ఎస్ఐ ఎస్ శ్రీనివాస్ తన సిబ్బందితో వెళ్లి ఇసుక ట్రాక్టర్లను అడ్డుకొని స్టేషన్‌కు తీసుకొచ్చారు. ఎటువంటి అనుమతులు లేకుండా తెలంగాణాకు ఇసుక రవాణాను అక్రమంగా తరలిస్తుండడంతో స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

WANTED

ప్రజాశక్తి దినపత్రిక

విజయవాడ సిటీ, తిరువూరు, మచిలీపట్నంలలో పనిచేసేందుకు సిబ్బంది కావలెను.

➡ విజయవాడ సిటీ - మార్కెటింగ్ ఇన్‌ఛార్జి, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు, విలేఖర్లు
➡ ఎన్‌టిఆర్ జిల్లా - స్టాఫ్ రిపోర్టర్
➡ తిరువూరు - డివిజన్ కో-ఆర్డినేటర్ / మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్
➡ మచిలీపట్నం - డివిజన్ కో-ఆర్డినేటర్ / మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్

ఆకర్షణీయమైన వేతనం, అలవెన్సులు ఇవ్వబడును.

ప్రజాశక్తి భవన్
అమరారెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరుజిల్లా.

సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్: 94900 99 206

మాట్లాడుతున్న వంశీ భార్య పంకజశ్రీ

వంశీ అరెస్టులో నాటకీయ పరిణామాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్, విజయవాడ, గన్నవరం : హైదరాబాద్ గచ్చిబౌలిలో గన్నవరం మాజీ ఎంఎల్ఎ వల్లభనేని వంశీమోహన్‌ను గురువారం విజయవాడ పటమట పోలీసులు అరెస్టు చేశారు. విజయవాడ అదనపు డిసిపి కృష్ణ నేతృత్వంలో సిబ్బంది ఉదయం 5 గంటలకు వంశీకి ఇంటికి వచ్చిన పోలీసులు ముందుగా ఆయనకు అరెస్ట్ నోటీసులిచ్చారు. వంశీని అరెస్ట్ చేస్తున్నట్లు ఆయన భార్యకు సమాచారం ఇచ్చారు. అనంతరం గచ్చిబౌలి నుంచి విజయవాడకు తరలించారు. మార్గమధ్యంలో సూర్యాపేట వద్ద బ్రేక్‌ఫాస్ట్ చేశారు. వంశీ కారును అనుసరిస్తున్న ఆయన భార్య పంకజశ్రీని నందిగామ వద్ద పోలీసులు అడ్డుకుని ఆమెను, ఆమె వ్యక్తిగత కారు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. మధ్యాహ్నం వంశీని విజయవాడ తీసుకొచ్చిన పోలీసులు భవానీపురం పోలీసుస్టేషన్ వద్ద మరో వాహనం ఎక్కించారు. అక్కడి నుండి కృష్ణలంక పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఈ నేపథ్యంలో పోలీసులు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా విజయవాడలోనూ, కృష్ణాజిల్లాలోనూ 144 సెక్షన్ విధించారు. పోలీసు యాక్ట్ 30ని అమలు చేస్తున్నారు. అయితే గన్నవరం టిడిపి కార్యాలయంపై దాడి కేసులో వంశీ ముందస్తు బెయిల్‌పై ఉన్న విషయం తెలిసిందే. ఈ కేసులో ఫిర్యాదుదారుడు సత్యవర్ధన్ తన ఫిర్యాదును వెనక్కి తీసుకున్నారు. అయితే సత్యవర్ధన్‌ను వంశీ కిడ్నాప్ చేసి బెదిరించినట్లు పోలీసులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే మరో కేసు నమోదు చేశారు.

కృష్ణలంక పిఎస్‌లో విచారణ

నందిగామ మాజీ ఎంఎల్ఎ మొండితోక జగన్మోహనరావుతో కలిసి వంశీ సతీమణి పంకజశ్రీ కష్ణలంక పోలీస్ స్టేషన్ వెళ్లారు. అయితే పోలీసులు ఆమెను లోనికి అనుమతించకలేదు. దీంతో ఆమెకూ, పోలీసులకూ మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. 'మమ్మల్ని ఎందుకు అనుమతించడంలేదు" అని ఆమె పోలీసులను ప్రశ్నించారు. తన భర్త ఆరోగ్యంపై ఆందోళనగా ఉందన్నారు. తమను పోలీస్‌స్టేషన్లోకి రానివ్వడం లేదని, తన భర్తను చూసేందుకు లోపలికి పంపాలని కోరారు. చివరికి వంశీ భార్యను మాత్రమే స్టేషన్లోకి పోలీసులు పంపారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ తన భర్తను ఎందుకు అరెస్ట్ చేశారో, ఏ కేసులో అరెస్ట్ చేశారో పోలీసులు చెప్పడం లేదన్నారు. లోపల ఏం జరుగుతుందో తెలియడంలేదన్నారు. చెప్పడం లేదని, ఎఫ్ఐఆర్ కాపీ కూడా ఇవ్వడం లేదని తెలిపారు. గట్టిగా నిలదీస్తే ఒక కాగితంపై నాలుగు సెక్షన్లు రాసి తమకు ఇచ్చారని చెప్పారు. రాజకీయ ఒత్తిళ్లతోనే పోలీసులు తమ ఇంటికి వచ్చి హడావిడి చేసినట్లు తెలిపారు. న్యాయపరంగా కోర్టులో తేల్చుకుంటామన్నారు.

వంశీతోపాటు మరో ఇద్దరు అరెస్టు

వంశీతోపాటు మరో ఇద్దరిని ఈ కేసులో పోలీసులు అరెస్టు చేశారు. ఫిర్యాదు సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసి బెదిరించి దాడి కేసులో ఎ7 ఎలినేని వెంకట శివరామకృష్ణ, ఎ8 నిమ్మ లక్ష్మీపతిని పోలీసులు అరెస్టు చేశారు. వీరిని వైద్యపరీక్షల నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

పటమట పిఎస్ వద్ద బందోబస్తు

వంశీని పటమట పోలీస్ స్టేషన్‌కు తీసువస్తారన్న సమాచారంతో అక్కడ స్పెషల్ పార్టీ పోలీసులు, ఎస్‌బి, ఇంటెలిజెన్స్, స్థానిక పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. డిసిపి పర్యవేక్షణలో ఎసిపి, సిఐలు పోలీస్‌స్టేషన్ ఇరువైపులా బారికేడ్లను ఏర్పాటు చేశారు. వంశీ అనుచరులు, వైసిపి కార్యకర్తలు భారీగా చేరుకుంటారనే ఉద్దేశంతో మధ్యాహ్నం 3 గంటల నుండే పటమట స్టేషన్‌లోనే ఉన్నారు.

టిడిపి కార్యాలయంపై దాడి కేసులో నిందితుల బెయిల్ పిటిషన్ కొట్టివేత

ప్రజాశక్తి - గన్నవరం : గన్నవరంలోని టిడిపి కార్యాలయంపై దాడి కేసులో నిందితుల బెయిల్ పిటిషన్‌ను విజయవాడ కోర్టు గురువారం కొట్టేసింది. ఈ కేసులో 31 మంది నిందితులు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు. విచారించిన కోర్టు తిరస్కరించింది. అయితే ఆరోగ్య పరిస్థితుల రీత్యా మన్నే సుందరరావుకు షరతులతో కూడిన బెయిల్ ఇచ్చింది.

నందిగామలో హైడ్రామా

ప్రజాశక్తి - నందిగామ : మాజీ ఎంఎల్ఎ వంశీని విజయవాడకు తరలించే క్రమంలో పలు నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. భర్త కోసం పోలీసుల వెనకాలే హైదరాబాద్ నుంచి విజయవాడకు బయల్దేరారు. పోలీసు వాహనాన్ని వంశీ భార్య పంకజశ్రీ అనుసరిస్తూ వంశీకి పదేపదే ఫోన్లు చేస్తున్నారనే ఆరోపణతో ఎన్‌టిఆర్ జిల్లా నందిగామ వై జంక్షన్ వద్ద ఆమె కారును పోలీసులు అడ్డుకున్నారు. కారు ముందు సీట్లో ఉన్న వ్యక్తిని బలవంతంగా దించేసి.. కంచికచర్ల సిఐ ఆ వాహనంలో కూర్చున్నారు. అనంతరం వంశీ భార్య ఉన్న ఆ కారును పోలీసులు దారి మళ్లించి ముందుకు తీసుకెళ్లారు. నందిగామ రూరల్ సిఐ చవాన్, నందిగామ సిఐ వైవిపిఎల్ నాయుడు తమ సిబ్బందితో మునగచర్ల వద్ద పర్వతనేని సుభాష్ చంద్రబోస్ మెమోరియల్ ట్రస్ట్ డ్రైవింగ్ స్కూల్ వద్ద ఆమెను, ఆమె కారు డ్రైవర్‌ను పోలీసులు కొద్దిసేపు అదుపులోకి తీసుకున్నాడు. ఆమె ఫోనును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత విడిచిపెట్టారు. అయితే వంశీకి నందిగామ ప్రభుత్వాస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి విజయవాడ కోర్టులో హాజరుపరుస్తారన్న సమాచారంతో నందిగామ సబ్ డివిజన్ పోలీసులు... జగ్గయ్యపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని తెలంగాణ సరిహద్దు గ్రామం అనుమంచిపల్లి వద్ద నుండి నిఘా ఏర్పాటు చేశారు. అయితే వంశీని పోలీసులు నేరుగా విజయవాడ తరలించారు. దీంతో వంశీ భార్య కూడా నేరుగా కష్ణలంక పోలీసుస్టేషన్‌కు చేరుకున్నారు.

అనుమతి లేకుండా ఎగ్జిబిషన్ నిర్వహణ

(మొదటి పేజీ తరువాయి)

నిరాఘాటంగా ఎగ్జిబిషన్ నిర్వహించుకుంటున్న విషయంలో. భారీ స్థాయిలో ముడుపులు చేతులు మారినట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. గడువు ముగిసిన వెంటనే మళ్లీ అనుమతి కోసం ఒక అధికారికి రూ.3 లక్షల నుండి రూ.4 లక్షల వరకు, అలాగే మరొకరికి రూ.40 వేల వరకు ఇలా ఆయా స్థాయిల్లోని అధికారులకు, ఒక కార్పొరేటర్‌కు భారీగానే ముడుపులు ముట్టుచెప్పినట్లు తెలిసింది. ప్రమాదంతో తమకు రూ.70 లక్షల నుంచి రూ.80 లక్షల వరకు నష్ట వాటిల్లినట్లు బాధితులు చెబుతున్నారు. గత ఏడాది నవంబర్ 3 నుంచి ఈ ఏడాది జనవరి 31 వరకు (90 రోజులు) ఎగ్జిభిషన్ నిర్వహించుకోవడానికి విఎంసి నుంచి అనుమతి తీసుకున్నారు. ఇందుకోసం రూ.12,74,400 వరకు ఎస్టేట్ విభాగానికి రుసుం కింద చెల్లించారు. అయితే గడువు ముగిసి 10 రోజులు దాటినా స్థానికంగా రాజకీయ పలుకుబడి కలిగిన వారి అండదండలతోపాటు పలు శాఖల అధికారుల అనధికార అనుమతులతో నిరాఘాటంగా ఎగ్జిభిషన్‌ను నిర్వహించుకుంటున్న క్రమంలో ఈ ఘోరమైన అగ్నిప్రమాదం చోటుచేసుకుంది.

పేరు మార్పు / సవరణ

నేను జీడుగు నరసయ్య, తండ్రి : జీడుగు శేషయ్య నివాసం డోర్ నె. 3-1-256/3, ద్వారకా వీధి, అంబేద్కర్ రోడ్డు, రామరాజ్య నగర్, విజయవాడ.

నా యొక్క పూర్వపు పేరు **జీడుగు చార్లెస్** అని ఆధార్‌లో తప్పుగా నమోదు కాబడినది. ఇప్పుడు కొత్తగా పేరు మార్పు/ సవరణ చేయగా **జీడుగు నరసయ్య, S/o జీడుగు శేషయ్య** అని మార్చబడినది. నేటి నుండి నా పేరును **జీడుగు నరసయ్య** S/o **శేషయ్య** **(JIDUGU NARASAIAH S/o JIDUU SESHAIAH)** అని పిలువబడును.

పేరు మార్పు

నేను బొప్పన అంకారావు, S/o బొప్పన కోటేశ్వరరావు, నివాస 1-406, అవనిగడ్డ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్.

నా యొక్క కుమార్తె వరికూటి సత్య సుజాత W/o వరికూటి వరప్రసాద్ గార్లకు జన్మించిన **వరికూటి సాయి ఫణి విఖ్యాత్** ను (పుట్టినతేది : 27-09-2016) అవనిగడ్డ సబ్ రిజిస్ట్రార్ గారి ఆధ్వర్యలో చట్టపరంగా ఇరువురి అంగీకారం ద్వారా నేను దత్తత తీసుకోవటా జరిగినది. ఈ దత్తత తర్వాత సాయి ఫణి విఖ్యాత్ పేరును బొప్పన అగస్త్యన్ S/o బొప్పన అంకారావు **(BOPPANA AGHASTYAN S/o BOPPANA ANKARAO)** గా నేటి నుండి పిలవబడును.

SUR NAME CHANGE

I **SESHARATNAM PALA**(old surname), W/O suresh pala. D.No 2-73, Uppaluru, kothuru ramalayam street, kankipadu mandal, krishna district, 521151.changed my name sesharatnam pala (old surname) to **SESHARATNAM PANDALA** (old surname) for all purposes affidavit no IN-AP55714784016125X dated 04/01/2025.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT: VIZIANAGARAM I.A.544/2022 in O.S.467/2012

Between:
Gurajada Madhusudana Rao ...Petitioner/2nd Defendant
And:
Gurajada Venkata Lakshmi and 2 others ...Respondents/Plaintiffs
Gurajada Meenakshi and 3 others ...Respondents/Defendants 1,3 to 5

NOTICE

To,
R-6: Smt. Devu Pankaja Valli,
W/o. Brahmaji,
R/at D.No.9-244, Balaramunipeta,
Machilipatnam, Krishna District.

Take notice that the petitioner/ 2nd defendant filed the above I.A. against you, the above respondents to condone a delay of 1460 days in filing the petition to set aside the ex-parte decree dated 05-06-2018 passed in the above suit and the said I.A. stands posted to **04-03-2025** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **04-03-2025 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the above I.A. will be heard and determined in your absence.

(By Order of the Hon'ble Court)
P. V. RAJAGOPAL,
Advocate
Visakhapatnam,
Cell: 98482 65456.

ముద్దాయి ఆచూకీ తెలపండి

బందరు తాలూకా పోలీస్ స్టేషన్ కేసు నెంబర్ 230/2014 సంవత్సరం U/s 304-A IPC సీసీ నెంబర్ 90/2016 కేసులోని ముద్దాయి అయిన మహమ్మద్ షాంషాద్ అలం తండ్రి తాజ్మల్ హుస్సేన్ 20 సంవత్సరములు ముస్లిం D.No. 8-2/1-11 మహంతిపురం విజయవాడఅను అతనిపై మచిలీపట్నం ఫస్ట్ ఎడియం కోర్టులో కేసు ఉండటం వల్ల కోర్టుకి హాజరు కాకపోవటం వల్ల అతనిపై అరెస్టు వారెంట్ జారీ అయ్యి తదుపరి 82,83 సి ఆర్ పి సి ప్రకారం ప్రకటించబడిన నేరస్తుడై ఉన్నాడు అతని ఆచూకీ తెలిసినవారు గానీ లేదా సదరు ముద్దాయి గాని ది 17 /3/ 2025 తేదీ ఉదయం 10:30 గంటలకు మచిలీపట్నం ఫస్ట్ ఏడియం కోర్టుకి హాజరు కాగలరని పత్రికా ప్రకటనగా తెలియజేయడమైనది.

ఇట్లు
బందరు తాలూకా పోలీసు వారు

ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **కల్లూరు బ్రాంచి** వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **ముక్కామల సురేష్,** తండ్రి: (లేటు) సుభాష్‌చంద్రబోస్, వయస్సు: 39 సం॥, నివాసం: నడింతిరువూరు గ్రామం, తిరువూరు మండలం, కృష్ణ జిల్లా వారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్థిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లయిములు, తనఖాలు, అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింట్ బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్థి: కృష్ణ జిల్లా, తిరువూరు మండలం, తిరువూరు గ్రామపంచాయితీ యిలాక పాత తిరువూరు రెవిన్యూ గ్రామంలో ఆర్.యస్.నెం.190/3 దాఖలా య.0.25సెంట్లు అయిన 1210 చ॥గ॥ లకు, **డాక్యుమెంట్ నెం.3599/2017,** అయిన 1011.56చ॥మీ॥ ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు:** తిరువూరు టు మధిర రోడ్ - 66 లింకులు, **దక్షిణము:** యెలినేని శ్రీనివాసరావు వగైరాల స్థలం-380 లింకులు, **పడమర** : 32 లింకుల వెడల్పు గల రోడ్డు - 66 లింకులు, **ఉత్తరం :బ్రహ్మారెడ్డి గారి స్థలం -380 లింకులు.**

పలివెల గణేష్ బాబు
అడ్వకేట్, కొత్తగూడెం

పేపరు ప్రకటన

ఇందమూలముగా మహమ్మద్ అబ్దుల్, బి.కాం, ఎల్.ఎల్.బి, కోడ్ నెం. 7655 హైకోర్టు అడ్వకేటు, తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, నా క్లయింటు తెలియ జేయునది ఏమనగా.

1984వ సంవత్సరములో మా తండ్రిగారు అయిన చిగురుపాటి తిరుపతయ్య గారు చనిపోయినారు కాబట్టి ఆ తరువాత మేము మూజువాణీగా వాటాలు పంచుకున్నాము. 1వ వారు చిగురుపాటి రామారావు, తండ్రి తిరుపతయ్య, 2వ వారు జవ్వాజి పుష్పవతి, భర్త జవ్వాజి కోటేశ్వరరావు, 3.వ వారు వల్లభనేని సత్యవతి, భర్త రాధాకృష్ణ, 1984 నుండి ఎవరి వాటాలు వారు అనుభవించుచున్నాము. సర్వే నెం. 553/3బిలో అడంగల్ ప్రకారం మా తండ్రిగారి పేరుమీద ఉన్నది. దేసు అనురాధ భర్త దేసు కృష్ణ 1985 కొనుగోలు చేసానని భవానీపురం పోలీస్ స్టేషన్ ఎఫ్.ఐ.ఆర్లో నమోదుచేసాడు సి.సి.నెం. 4308లో చీఫ్ మెట్రో పాలిటన్ కోర్టులో విచారణ జరుపగా వారు జి.పి చేసి ఆదారు చూపలేదు, కావు అంతా బోగస్. ఆ ఎఫ్.ఐ.ఆర్.నిడిస్మిస్ చేసినారు. ఆ తరువాత 3వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు ఒ.ఎస్.నెం. 54/2022 దాఖలు చేసియున్నది. కోర్టువారు విచారణ జరపగా ఆమె సూటు విత్ డ్రా చేసుకుంటున్నానని చెప్పినది. మదమంచి శ్రాణకుమార్ మరియు మేడి శసికళను ఎక్స్‌పార్టీగా రెస్పాండెట్‌గా చూపించినది వారు ప్రజాశక్తి విజయవాడ పేపరు ద్వారా వీరు ఇద్దరను ఎక్స్‌పార్టీ అయినారు. చిగురుపాటి వెంకట వరప్రసాద్ తండ్రి మల్లిఖార్జునరావు హుబ్లీవారికి దేసు అనురాధ అమ్మినది. అది కూడా మాకు నిరూపించాలి. W.P.No. 29216 / 2018, W.P. No. 6886/2019 ఆ తరువాత మా క్లయింటు చిగురుపాటి వెంకటేశ్వరరావు 25.10.2004న వేమూరి బాబురావు గారి భార్య వేమూరి మరియమ్మ గారికి రు.1 కోటి 65 లక్షలకు స్వాధీన ఎగ్రిమెంటు చేసియున్నారు. 25.04.2025 నాటికి క్లోజ్ అవుతుంది. కావున ఆ నాటికి 1కోటి 20 లక్షలకు వడ్డీ రు.2,50,000/- ఇవ్వవలెను. లేని పక్షంలో స్వాధీన అగ్రిమెంటు క్యాన్సిల్ అవుతుంది. వారికి నెం.553/3బిలో ఎవరికైనా హక్కులు వున్నయెడల 15 రోజులలో మా అడ్వకేటుకు తెలియపరచగలరు. లేనిపక్షంలో పై తెలిపిన కేసులకు మీ పేర్లుపై సివిల్, క్రిమినల్ కేసులు నమోదవుతాయి.

హద్దులు:
తూర్పు : పంచాయితి రోడ్డు,
పడమర : కృష్ణా రెసిడెన్సి
ఉత్తరం : చిగురుపాటి వెంకటేశ్వరరావు ఆస్థి
దక్షిణం: పంచాయతి రోడ్డు, చర్చిరోడ్డు
ఈ సరిహద్దులలో 553/3ఎలో 43సెంట్లు, 553/3బిలో 29 సెంట్లు మొత్తము
72 సెంట్లు సర్వే రిపోర్టు ప్రకారం 10.10.2014.

మహమ్మద్ అబ్దుల్, బి.కాం, ఎల్.ఎల్.బి,
కోడ్ నెం. 7655, హైకోర్టు అడ్వకేటు,
తెలంగాణా, ఆంధ్రప్రదేశ్

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో O.S. 183/2024

పఠాన్ ఉమర్ భాషా ...వాది
వర్సస్
జొన్నాదుల నాగశయన ప్రకాష్ ...ప్రతివాది

టు,
ప్రతివాది చిరునామా :
జొన్నాదుల నాగశయన ప్రకాష్ తండ్రి చిరంజీవి,
వయస్సు 46 సం.లు, ఇంటి నెం 4-10-27,
కోళ్ళ వారి వీధి, క్రిష్ణలంక, విజయవాడ, క్రిష్ణా జిల్లా.

పై O.S.No అనగా O.S.No.183/2024 పైన కనబర్చిన అడ్రస్ కు సదరు O.Sలో కోర్టు వారు ఎన్ని పర్యాయములు సమన్లు పంపిన మీరు తీసుకొనక కాలయాపన చేస్తున్నందున సదరు O.Sలో కోర్టు వారు 19-02-2025వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున మీరు పైన తేదీన ఉదయం గం 10.30 నిమిషాలకు మీరు స్వయముగా గానీ లేదా మీ వకీలు ద్వారా గానీ కోర్టుకు హాజరయ్యి మీ ఆక్షేపణలు ఉన్న యెడల పైన తేదీన తెలియజేసుకొనవలెను. అట్లు తప్పిన యెడల మీ పై కోర్టువారు సదరు దావా ను పరోక్షంగా విమర్శించి తీర్మానించెదరని తెలియ జేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ 13-02-2025

ఇట్లు
శ్రీ భూతపాటి ఐజక్,
పాపుతోటి లావణ్య,
వాది తరపు న్యాయవాదులు,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ : 8639368889.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో I.A.NO 223/2024 in O.S.NO 183/2024

పఠాన్ ఉమర్ భాషా ...పిటిషనర్ / వాది
వర్సస్
జొన్నాదుల నాగశయన ప్రకాష్ ...రెస్పాండెంట్ / ప్రతివాది

టు,
రెస్పాండెంట్ / ప్రతివాది చిరునామా :
జొన్నాదుల నాగశయన ప్రకాష్ తండ్రి చిరంజీవి,
వయస్సు 46 సం.లు, ఇంటి నెం 4-10-27,
కోళ్ళ వారి వీధి, క్రిష్ణలంక, విజయవాడ, క్రిష్ణా జిల్లా.

పై I.A.No అనగా I.A.No.223/2024 లో కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిన మీరు తీసుకొనక కాలయాపన చేస్తున్నందున సదరు I.Aలో కోర్టు వారు 19-02-2025వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున మీరు పైన తేదీన ఉదయం గం 10.30 నిమిషాలకు మీరు స్వయముగా గానీ లేదా మీ వకీలు ద్వారా గానీ కోర్టుకు హాజరయ్యి మీ ఆక్షేపణలు ఉన్న యెడల పైన తేదీన తెలియజేసుకొనవలెను. అట్లు తప్పిన యెడల మీ పై కోర్టువారు సదరు పిటిషన్ ను పరోక్షంగా విమర్శించి తీర్మానించెదరని తెలియ జేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ 13-02-2025

ఇట్లు
శ్రీ భూతపాటి ఐజక్,
పాపుతోటి లావణ్య,
పిటిషనర్/వాది తరపు న్యాయవాదులు,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ : 8639368889

గ్రామపంచాయతీ కార్యాలయం, గురజాడ

టెండరు ప్రకటన

ఆర్.సి. నెం.నిల్ /11-02-2025 **తేది : 11-02-2025**

కృష్ణాజిల్లా, పమిడిముక్కల మండలం, గురజాడ గ్రామపంచాయతీ పరిధిలో 2025-26వ సం॥నకు కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు నిర్వర్తించుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఈ టెండర్లు ది. 17-02-2025 సోమవారం ఉదయం 11-00గం.లకు పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లను అదేరోజు మధ్యాహ్నం 12-30 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. ఇతర వివరముల కొరకు కార్యాలయం పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనివివరము	పనికాలము	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా నిర్వహణకు ట్యాంక్ ఆపరేటర్‌గా ఇద్దరు వ్యక్తుల సేవలు (2)	ది.1-4-2023 నుండి ది.31-3-2024 వరకు	రూ.1000/-
2.	స్వీపరు సేవకు ఒక వ్యక్తి (1)	- డు -	రూ.1000/-
3.	వీధి దీపముల సేవకు ఒక వ్యక్తి (1)	- డు -	రూ.1000/-

కార్యదర్శి నోట్ :- 1) గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు జరుపబడును.
2) గతంలో అనుభవం వున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
3) టెండర్లు స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయతీకి పూర్తి అధికారం కలదు.
4) ధరావత్తు చెల్లించి రశీదు జతపర్చవలెను.
5) 50 సం॥ల లోపు వయస్సు ఉన్నవారు మాత్రమే అర్హులు.
6) గ్రామపంచాయతీ వారి ఆమోద మేరకు టెడర్లు ఖరారు పర్చబడును.

సం/- వి.భార్గవి, పంచాయతీ కార్యదర్శి,
గురజాడ గ్రామపంచాయతీ, పమిడిముక్కల మండలం.

అంగన్‌వాడీలకు శిక్షణ ఇస్తున్న సూపర్‌వైజర్స్

అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ

ప్రజాశక్తి-చల్లపల్లి : జీరో నుండి ఆరు సంవత్సరాల లోపు వయసు పిల్లలకు 85 శాతం మెదడు అభివద్ధి జరుగుతుందని ఈ సమయంలో పిల్లలకు ప్రేమపూర్వకమైన వాతావరణ కల్పించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్స్ సిహెచ్ ఆదిలక్ష్మి, జె. విశ్రాంతమ్మ సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసిడి ఎస్ మొవ్వ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో గురువారం అంగన్వాడీ కార్యకర్తలకు సోషల్ బి పడాయి భీ శిక్షణ కార్యక్రమంలో మొదటి రోజు గురువారం చిన్నపిల్లల్లో మెదడు అభివద్ధి చెందే వయసులో స్నేహ పూర్వక వాతావరణం కల్పన విధానంపై శిక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శిక్షణ తీసుకున్న కార్యకర్తలు పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు :** పోషకాహారంపై దష్టి సారించడం తోపాటు, అంగన్వాడీ కేంద్రాలలో ప్రీస్కూల్ నాన్ ఫార్మల్ విద్యా నాణ్యతను మెరుగుపర్చడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ కృష్ణా జిల్లా నోడల్ ఆఫీసర్ పి భానుమతి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఐసిడిఎస్ సూపర్వైజర్ బి పద్మావతి దేవి అధ్యక్షతన నిర్వహించిన శిక్షణా తరగతులను ముఖ్య అతి థిగా హాజరైన భానుమతి ప్రారంభించి మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలల సంరక్షణ, విద్యపై మరి ంత దృష్టి సారించాలన్నారు. గన్నవరం సిడిపిఓ వెంక టలక్ష్మి, సూపర్వైజర్ ఎల్ దుర్గాదేవి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనిత పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక లయన్స్ సేవా భవనంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ తెలిపారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పోలవరపు జగదీశ్వరరావు ఆర్థిక వితరణతో మెగా వైద్య శిబిరాన్ని లయన్ యలమంచిల రాజశ్రీ ప్రారంభించారు. మణిపాల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యబందంచే కేన్సర్, ఈసీజీ, ఎకో, మెమోగ్రఫీ, పాప్ స్మెయర్, కార్డియాలజీ పరీక్షలు ఉచితంగా 80 మందికి నిర్వహించి ఉచిత మందులు అందజేశారు. లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ వైసీపీ ప్రసాద్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

భూముల రీసర్వే పరిశీలన

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలం వేములపల్లి గ్రామంలో పైలెట్ ప్రాజెక్టుగా జరుగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను కలెక్టర్ డీకే బాలాజీ బుధవారం పరిశీలించారు. భూయజమాని సరోజినీ దేవి పొలంలో జరుగుతున్న రీసర్వే ప్రక్రియ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఫీల్డ్ గ్రౌండ్ ట్రూతింగ్ (భూమిపై కచ్ఛితత్వం) పనులు ఏ మేరకు జరుగుతున్నాయో తనిఖీ చేశారు. రైతులతో నేరుగా మాట్లాడి భూముల రీ సర్వే విషయమై వారికి గల అనుమానాలను నివత్తి చేశారు. ఈ సందర్భంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా కచ్చితమైన రికార్డులు అందించేందుకు అధికారులు, సిబ్బంది కషిచేయాలని ఆదేశించారు. జిల్లాలో 23 గ్రామాలలో పైలెట్ ప్రాజెక్టుగా రి సర్వే చేపట్టామన్నారు.. గ్రామంలోని ప్రతి రైతుకు వారి పొలాల సర్వే నిర్వహణ విషయాన్ని నోటీసు ద్వారా తప్పనిసరిగా తెలియచేయాలన్నారు. అలాగే ఫీల్డ్‌లో రోవర్, ట్యాబ్ ఏవిధంగా పని చేస్తున్నాయో రైతులకు అవగాహన కల్పించారు.

రీసర్వే పరిశీలిస్తున్న కలెక్టర్ డికె బాలాజీ

గ్రామంలో జరిగే రీ సర్వేను ముందుగా సంబంధిత రైతులకు తెలియజేయాలని ఆదేశించారు. రీ సర్వే చేయడం ద్వారా రైతులకు ఏవిధమైన కచ్చితమైన కొలతలతో మున్ముందు రికార్డులు అందుబాటులోకి వస్తాయో కలెక్టర్ బాలాజీ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వే అధికారి ఎన్.జోషిలా, తహసిల్దార్ విజయప్రసాద్, ఎంపీడీఓ సుబ్బారావు గ్రామ రైతులు, రెవెన్యూ, సర్వే అధికారులు పాల్గొన్నారు.

గ్రీన్‌ఫీల్డ్ రోడ్డుగా అభివృద్ధి చేయాలని వినతి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : నూతనంగా నిర్మిస్తున్న మచిలీపట్నం పోర్ట్‌కి అనుసంధానం గా మచిలీపట్నం సౌత్ పోర్ట్ నుండి నేషనల్ హై వే 65 కు కలుపుతూ 18.5 కి.లోమీటర్ల మేర 4 వరసల గ్రీన్ ఫీల్డ్ రోడ్‌గా అభివృద్ధి పరచాలని కోరుతూ మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాల శౌరి గురువారం ఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ని కలసి విజ్ఞప్తి చేశారు. అలాగే మంగినపూడి బీచ్ నుండి పోర్ట్ వరకు సుమారు 12 కిలోమీటర్ల మేర 4 వరసల రహదారిని అభివద్ధి కి చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే పెడన గుడివాడ హనుమాన్ జంక్షన్ నూజివీడు లక్ష్మీపురం హైవే 216 లో గుడివాడ మునిసిపల్ పరిధిలో 3.2 కి. మీ దూరం మేర రోడ్ ను

నేషనల్ హైవే కి కలపాలన్నారు. ఈ 216లో నేషనల్ హై వే కాకినాడ, మచిలీపట్నం పోర్ట్ లకు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు.

ఆరు వేల మందికి అన్నసమారాధన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండల కేంద్రమైన గుడ్లవల్లేరు గ్రామంలో రెండో అన్నవరంగా ప్రసిద్ధిగాంచిన శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో 72వ వార్షిక బ్రహ్మోత్సవ గురువారం ముగింపు వేడుకల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు. ముందుగా పూర్ణకుంభంతో ఎమ్మెల్యే రాముకు వేద పండితులు స్వాగతం పలికారు. బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని భక్తులతో కలిసి ఎమ్మెల్యే రాము ప్రారంభించారు. 6వేల మంది యాత్రికులు అన్న సమారాధనలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గుడ్లవల్లేరు ఎస్సై ఎన్ వి వి సత్యనారాయణ, ఏఎస్ఐ సారధి బాబు, పోలీస్ సిబ్బంది

అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

బందోబస్తు నిర్వహించారు. గుడ్లవల్లేరు మండల టిడిపి అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి, మండల టిడిపి నాయకులు వల్లభనేని వెంకటరావు, వల్లభనేని సుబ్బారావు, చాపరాల రాజా, చాపరాల బాలాజీ పాల్గొన్నారు.

సత్యనారాయణకు నివాళి

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండలం రావివారిపాలెం గ్రామ నివాసి యార్లగడ్డ సత్యనారాయణ (98) బుధవారం సాయంత్రం విజయవాడలో మరణించారు. గురువారం ఉదయం ఆయన భౌతిక కాయాన్ని స్వగ్రామమైన రావివారి పాలెం ఇంటి వద్దకు తీసుకువచ్చారు. మోపిదేవి మండల సిఐటియు కార్యదర్శి సిరివెళ్ల రాజశేఖర్, చల్లపల్లి మండల సిఐటియు కార్యదర్శి షేక్ కరీముల్లా, మోపిదేవి మండల కమిటీ సభ్యులు కర్ర వెంకటేశ్వరరావు,

మరిదు సురేష్ బాబు, బెజవాడ నాగేశ్వరరావు, కొమ్ము జయరావు తదితరులు సత్యనారాయణ భౌతిక కాయానికి ఎర్రజెండా కప్పి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఆయన కుమార్తె కళ్యాణి, కుటుంబ సభ్యులకు మండల సిపిఎం కమిటీ తరపున సానుభూతి తెలియజేశారు. వెంకటాపురం, బోడగుంట, రావి వారిపాలెం గ్రామస్తులు ఆయన అంతిమయాత్రలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యార్లగడ్డ సత్య నారాయణ మృతి పట్ల సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శీలం నారాయణరావు సంతాపం తెలిపి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

గూడూరు మండల పీడీలకు బంగారు పతకాలు

ప్రజాశక్తి-గూడూరు : కాకినాడలో ఈ నెల 8 నుండి 10 వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో గూడూరు మండల వ్యాయామ ఉపాధ్యాయులు సత్తా చాటారు. రాష్ట్రస్థాయి ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయుల క్రీడా పోటీల్లో గూడూరు మండలానికి చెందిన ఇద్దరు వ్యాయామ ఉపాధ్యాయులు షటిల్ బ్యాడ్మింటన్‌లో విజేతలుగా నిలిచి బంగారు పత కాలు సాధించారు. 50 ప్లస్ విభాగంలో గూడూరు మండలం కప్పలదొడ్డి జడ్పీ హైస్కూల్ ఫిజికల్ డైరెక్టర్ మురళీకష్ణ, రవీంద్రబాబు ఇరువురు ఈ పోటీల్లో చురుగ్గా పాల్గొని బంగారు పతకాలు సాధించడం పట్ల ఏపీ పీఈటీస్ అండ్ ఎస్ ఏ పిఈ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎం.ప్రవీణ్ కిరణ్, కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి వీరిద్దరిని అభినందించారు.



అగ్నిప్రమాద బాధితులకు సాయం అందిస్తున్న రెడ్‌క్రాస్ సొసైటీ

పూరిల్లు దగ్ధం

ప్రజాశక్తి కోడూరు : విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం సంభవించి పూరిల్లు, ఒక పశువుల చావడి దగ్ధంమైన సంఘటన కోడూరు మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. బుధవారం రాత్రి గ్రామానికి చెందిన తోట ఈశ్వరమ్మ పూరిల్లు తోట వెంకటేశ్వరరావు పశువుల చావిడిలో అర్ధరాత్రి సమయంలో ఒక్కసారి మంటలు చెలరేగి దగ్ధం అయ్యాయి. ఈ ప్రమాదంలో ఐదు లక్షల వరకు నష్టం వాటిల్లిందని అవనిగడ్డ అగ్నిమాపక అధికారి ప్రసాద్ తెలిపారు.

బాధితులకు సాయం : అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి కోడూరు మండల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు చేయూతనందించారు. గురువారం బాధిత కుటుంబ సభ్యులను రెడ్ క్రాస్ కోడూరు మండల శాఖా సభ్యులు పరామర్శించి కష్ణాజిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వారు అందించిన గహ ఉపకరణ వస్తువులు, తార్ బల్ల, మండల శాఖా చైర్మన్ వేజెండ్ల శ్రీనివాసరావు సౌజన్యంతో 25 కేజీల బియ్యం, కూర కాయలు అందించారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండల శాఖా వైస్ చైర్మన్ తోట శ్రీనివాసరావు, సభ్యులు జొన్నా రవిశంకర్, గోనా వేణు, స్థానికులు తోట రాంబాబు పాల్గొన్నారు.

28 వరకు సభలు, ర్యాలీలు నిషేధం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ సబ్ డివిజన్లో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ ఈనెల 13వ తేదీ నుండి 28 వరకు అమల్లో ఉన్నందున బహిరంగ సభలు ర్యాలీలు ధర్నాలు నిర్వహించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ విద్యా శ్రీ హెచ్చరించారు. గురువారం ఆమె మాట్లాడుతూ ఎవరైనా సభలు సమావేశాలు నిర్వహించుకోవాలంటే అనుమతి తీసుకోవాలని సూచించారు. పోలీస్ వారి ఆదేశాల అనుసరిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని, ఎటువంటి అనుమతి లేకుండా సభలు సమావేశాలు ధర్నాలు నిర్వహించినా, రాజకీయ నాయకులు సోషల్ మీడియాలో ఒకరిపై ఒకరు వ్యతిరేకంగా పోస్టులు పెట్టుకున్న వారిపై చర్యలు తీసుకుంటామని డిఎస్పి హెచ్చరించారు

గుడివాడలో మార్చ్‌ఫాస్ట్

ప్రజాశక్తి - గుడివాడ : ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు గుడివాడ డిఎస్పి దీరజ్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో గుడివాడ నియోజక వర్గంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు పోలీసు దళాలు, కేంద్ర బలగాలతో కలిసి మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు.

కృష్ణవేణిమ్మ విగ్రహం వెలికితీత

ప్రజాశక్తి-కోడూరు : 2016 కృష్ణా పుష్కరాల సమయంలో సాగర సంగమం వద్ద ఏర్పాటుచేసిన కృష్ణవేణిమ్మ తల్లి విగ్రహం కనిపించలేదు అని గత రెండు మూడు రోజులుగా పలు పత్రికల్లో, సామాజిక మాధ్యమాలలో కథనాలు వచ్చాయి. దీంతో కోడూరు ఎస్సై చాణిక్య ఉన్నతాధికారులు ఆదేశాలతో గురువారం జెసిబి సహాయంతో విగ్రహం చుట్టుపక్కల ప్రాంతం తవ్వించి విగ్రహాన్ని వెలికి తీశారు. త్వరలో ప్రాంతంలో పునః ప్రతిష్ట ఉంచేలా చూస్తామని తెలిపారు.

వెలికితీసిన కృష్ణవేణిమ్మ విగ్రహం

పిడిఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావును గెలిపించాలి

ప్రజాశక్తి-నందిగామ: ఈ నెల 27వ తేదీన తారీకు జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ నందిగామ మండలంలోని చందాపురం, ఐతవరం, కొనయపాలెం, పెద్దవరం, లింగాలపాడు, అనాసాగరం, కొండూరు, రామిరెడ్డిపల్లి, జొన్నలగడ్డ, రుద్రవరం, పల్లగిరి తదితర గ్రామాల్లో ప్రజా సంఘాల నాయకులు గురువారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కె.గోపాల్, ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు గోపినాయక్, సయ్యద్ ఖాసిం, ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రేమ్ కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఎ.కొండూరు: మండల కేంద్రమైన ఎ.కొండూరులో యుటిఎఫ్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో లక్ష్మణరావును గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి

ఎ.కొండూరులో...

జగ్గయ్యపేటలో...

జె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మూడుసార్లు ఎమ్మెల్సీగా గెలిచిన లక్ష్మణరావు శాసనమండలిలో నిరుద్యోగ, ఉద్యోగ, కార్మిక, కర్షకుల సమస్యలపై నిరంతరం తన గళాన్ని వినిపించి ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంతగానో కృషి చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు పానేం ఆనందరావు, సిహెచ్ సుధాకర్, మురళీకృష్ణ, విశ్వభారతి తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట: పట్టణంలోని సత్యనారాయణపురం, సీతారాంపురం, కోదాడ రోడ్లలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, కోటా రవికుమార్, షేక్ బడే మియా, జె వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో విజేతలకు అభినందన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: రాజస్థాన్ అల్వార్‌లో ఈ నెల 6 వ తేదీ నుండి 8వ తేదీ వరకు జరిగిన 44 నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ మీట్ లో జగ్గయ్యపేట నియోజకవర్గం వత్సవాయి గ్రామానికి చెందిన రామిశెట్టి నరసింహారావు 55 సంవత్సరాల విభాగంలో ట్రిపుల్ జంప్‌లో మూడో స్థానం, కురుగుంట్ల జ్యోతిరెడ్డి 40 సంవత్సరాల మహిళల విభాగంలో 5 కిలోమీటర్ల వాకింగ్ (నడక)పోటీలలో రెండవ స్థానం, 200 మీటర్ల పరుగు పందెంలో మూడవ స్థానం సాధించారు. గురువారం వారు పట్టణంలోని శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్యని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాతయ్య వారిని అభినందించి, సర్టిఫికెట్స్, మెడల్స్‌ను వారికి అందజేశారు.

డ్రైవర్లు నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి జగ్గయ్యపేట: మండలంలోని ముక్త్యాల గ్రామ సమీపంలో గల కెసిపి సిమెంట్ కర్మాగారంలో గురువారం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ యంవియన్ రాజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా

ఆయన మాట్లాడుతూ సురక్షిత ప్రయాణం కోసం ప్రతి డ్రైవర్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాహనాల ట్రాఫిక్ రూల్స్ ని తప్పక పాటించాలన్నారు. లారీలు, ట్రక్కులు, ట్యాంకర్లకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని కాగితాలు ఫోర్స్ లో ఉంచుకోవాలని మరియు ఇన్సూరెన్స్, పొల్యూషన్, ఫిట్నెస్ ని సైతం ఫోర్స్ లో ఉంచుకోవాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, అతివేగంగా వాహనాలు నడప వద్దని, పరిమితికి మించి సరుకులను లోడింగ్ చేయవద్దని అన్నారు. మైనర్లకు నడపడానికి వాహనాల ఇవ్వడం చట్ట రీత్యా నేరమని అన్నారు. ఈ కార్యక్రమంలో యంవిఐ కార్యాలయం సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ షేక్ ఆలాం, శరత్ చంద్ర, కెసిపి సిమెంట్ మైన్స్ జర్నల్ మేనేజర్ బి అనిల్‌కుమార్, హ్యూమన్ రీసోర్సెస్ నవీంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాలల చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని గౌరవరం జిల్లా పరిషత్ పాఠశాల, పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం మహిళలు, బాలల చట్టాలపై అవగాహన సదస్సును జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో విద్యార్థులకు జిల్లా పిల్లల సంరక్షణ అధికారి ఎమ్.రాజేశ్వరరావు చైల్డ్ రైట్స్, చైల్డ్ మ్యారేజ్ మరియు పోక్సో చట్టాలపై అవగాహన కల్పించారు. సిడిపిఒ లక్ష్మీభార్గవి మాట్లాడుతూ విద్యార్థులకు పర్సనల్ హైజిన్, ఎటువంటి ఆహారం తీసుకోవాలి, ఏమైనా ఇబ్బందులు ఉంటే ఎఎన్ఎమ్స్, డాక్టర్ సలహాలను పాటించాలని సూచించారు. ఎసిడిపిఓ నాగమణి మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, ఆరోగ్యపరంగా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌సిపిఓ కిరణ్‌కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ రజనీజ్వాల, శారద, ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి, గౌరవరం సర్పంచ్ వెంకట్ పాల్గొన్నారు.

తడి, పొడిచెత్త సేకరణపై అవగాహన

ప్రజాశక్తి-నందిగామ: పారిశుధ్య కార్మికులు నందిగామ పట్టణ పరిధిలోని అన్ని వార్డులలో తడి, పొడి చెత్తను వేరువేరుగా సేకరించాలని నందిగామ పురపాలక సంఘం కమిషనర్ ఈవీ రమణబాబు ఆదేశించారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా గురువారం నందిగామ పురపాలక సంఘం కార్యాలయంలో పట్టణ పారిశుధ్య కార్మికులకు కమిషనర్ అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతి నెల మూడో శనివారం నాడు స్వచ్ఛంద ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే పట్టణ ప్రజలు కూడా పారిశుధ్య కార్మికులకు తడి, పొడి చెత్తను విడివిడిగా ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ గురునాథం, సచివాలయ ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి సంబంధించి ప్రతిజ్ఞ చేయించారు. **చందర్లపాడు:** తుర్లపాడు గ్రామంలో చెత్త నుండి సంపద కేంద్రం వద్ద మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు, క్లాప్ మిత్రాలకు అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల విస్తరణ అధికారి మాట్లాడుతూ తడి చెత్తకు గ్రీన్ డస్ట్ బిన్, పొడి చెత్తకు బ్లూ డస్ట్‌బిన్, ప్రమాద కర వస్తువులు వేయుటకు ఎరుపు రంగు డస్ట్ బిన్‌లు వాడాలని, గృహాల వద్దనే తడి, పొడి చెత్త వేరు చేసుకునేలా ప్రజలకు చెప్పాలని వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సరోజినీనాయుడు జయంతి

ప్రజాశక్తి-గంపలగూడెం: స్థానిక కృష్ణవేణి స్కూల్లో భారత కోకిల, స్వాతంత్ర సమరయోధురాలు, ప్రథమ మహిళా గవర్నర్ సరోజినీ నాయుడు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మొదటగా సరోజినీ నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమలంలో ప్రిన్సిపల్ ప్రసన్నలక్ష్మి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇంగ్లీషుపై పట్టు సాధించాలి : కొలికపూడి

ప్రజాశక్తి-తిరువూరు: ఇంజనీరింగ్ విద్యార్థులు ఇంగ్లీష్ భాషపై పట్టు సాధిస్తే ఎన్నో అవకాశాలు ఉన్నాయని తిరువూ రు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. తిరువూరు శ్రీవాహిని ఇంజనీరింగ్ కళాశాలలో ఎమ్మెల్యే బుధవారం కమ్యూనికేషన్ స్కిల్స్, స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంగ్ల భాషపై పరిజ్ఞానం పెంచుకుంటే ఇతర రాష్ట్రాల్లో సైతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగాలకు అర్హత సాధించవచ్చన్నారు. ఇంగ్లీష్ నేర్చుకోవాలని పట్టుదల ఉంటే తెలుగు మీడియం విద్యార్థులు సైతం అనర్గళంగా ఇంగ్లీషులో మాట్లాడవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వి.జె.మోజేష్, కళాశాల ప్రిన్సిపాల్ నాగేంద్రబాబు పాల్గొన్నారు.

సిఎంఎ ఫలితాల్లో మెరిసిన నాగిని

ప్రజాశక్తి-వత్సవాయి

పెనుగంచిప్రోలు మండలంలోని ముళ్లపాడు గ్రామానికి చెందిన నాగిని ఇటీవల విడుదల చేసిన సిఎంఎ ఫలితాల్లో ఆలిండియా 12వ ర్యాంకు సాధించింది. ఒక సాధారణ రైతు కుటుంబానికి చెందిన కూచి మోహన్‌రావు దంపతుల కుమార్తె నాగిని

జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసింది. ఆమె ఆలిండియా ర్యాంకు సాధించడం ప్రభుత్వ పాఠశాలకు, తల్లిదండ్రులకు, తమ గ్రామానికి ఎంతో గర్వకారణంగా ఉందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. పలువురు అభినందించారు.

అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ

ప్రజాశక్తి-తిరువూరు: అంగన్వాడి బాలల ఆరోగ్యం, పౌష్టికాహారంపై తిరువూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి కార్యకర్తలకు గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. స్త్రీ శిశు సంక్షేమ అభివద్ధి అధికారిణి (సిడీపీఓ) జి.సత్యవతి ఆధ్వర్యంలో ప్రాజెక్టు పరిధిలోని తిరువూరు, గంపలగూడెం,ఎ.కొండూరు, విసన్నపేట మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో కార్యకర్తలకు ప్రీ స్కూల్ విద్య, పోష కాహార పంపిణీపై శిక్షణ ఇచ్చారు. పోషకాహారం ఆవశ్యకతపై ప్రదర్శనలు జరిపారు. అంగన్వాడి కార్యకర్తలు తమ పనితీరు మెరుగుపరచుకోవాలని సీడీపీవో తెలిపారు. సీడీపీవో సత్యవతి, అంగన్వాడి సూపర్వైజర్లు టీచర్లకు శిక్షణ ఇచ్చారు.

వత్సవాయి: పిల్లల సమగ్ర అభివృద్ధి గురించి ప్రతి అంగన్వాడి టీచర్ తోడ్పడాలని టాటా ట్రస్ట్ కోఆర్డినేటర్ మాధురి అన్నారు. గురువారం మండల కేంద్రమైన వత్సవాయి జిల్లా పరిషత్ హైస్కూల్లో పిల్లల పోషణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు సంవత్సరాలలోపు పిల్లలకు న్యూట్రిషన్ ప్రోగ్రాం, మూడు సంవత్సరాల నుంచి ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ఆధార్ అనే పేరుతో ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడికి వచ్చే ప్రతి పిల్లవాడికి పౌష్టికాహారం అందే విధంగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు భాగ్యలక్ష్మి, బీబీ జానీ పాల్గొన్నారు.

గంపలగూడెం: అంగనవాడి సెంటర్లలో చిన్నారులకు పోషకాహారంతో పాటు మెరుగైన విద్యా విధానం అమలు చేయాలని అంగన్వాడీ కార్యకర్తలను ఆదేశించారు. పోషణ్ బి పదాన్ బి కార్యక్రమంలో భాగంగా,తిరువూరు ప్రాజెక్టు పరిధిలో మూడు రోజులు పాటు కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్లు ప్రాజెక్టు ఆఫీసర్ సత్యవతి తెలిపారు. గంపలగూడెం ఎంపీపీ ఎస్ మెయిన్ స్కూల్ నందు ఏర్పాటు అయిన కార్యకర్తల శిక్షణలో సూపర్వైజర్లు ముని లక్ష్మి, రేవతిలు పాల్గొని కార్యకర్తలకు కొత్త అంశాలను వివరించారు.

వత్సవాయిలో...

మూడో రోజుకు ఉత్సవాలు

ప్రజాశక్తి-వత్సవాయి

పెనుగంచిప్రోలులో మూడో రోజు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి గోపయ్య స్వామి దేవాలయంలో పాల పొంగళ్ళు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. యాత్రికులు అధికంగా రావడంతో రోడ్లు రద్దీగా మారాయి. ఆలయ అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. పెనుగంచిప్రోలు ఎస్సై అర్జున్ సహకారంతో బందోబస్తు నిర్వహించారు.

రోసిరెడ్డి పోరాటాలు ఆదర్శనీయం

- రైతు సంఘం రాష్ట్ర నాయకులు వై. కేశవరావు

ప్రజాశక్తి-గన్నవరం : వీరపనేనిగూడెంలో రైతాంగ సమస్యలపై సమరశీల పోరాటాలు చేసిన రోసిరెడ్డి జీవితం ఎంతోమందికి ఆదర్శం కావాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు వై. కేశవరావు అన్నారు. గన్నవరం మండలం వీరప్పనేని గూడెం గ్రామంలో సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ బొమ్మారెడ్డి రోసిరెడ్డి సంతాప సభ గురువారం జరిగింది. పార్టీ మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ తూర్పున సూర్యుడు ఉదయించడం ఎంత నిజమో, పెరుగుతున్న దోపిడీ వ్యవస్థపై ప్రజలు తిరుగుబాటు చేయడం కూడా అంతే నిజమని అన్నారు. దానికి కొంత సమయం పడుతుందే తప్ప పోరాటం తప్పదన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి పెట్టుబడిదారీ వ్యవస్థను, దోపిడీదారులను పెంచి పోషిస్తున్నారని ధ్వజమెత్తారు. వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసి రైతులను, కార్మికులను వీధుల పాలు చేసేందుకు తెరతీసారని పేర్కొన్నారు. ఆదానీ, అంబానీ లకు లక్షల ఎకరాలు కట్టబెట్టి అందులో రైతులను పనివాళ్ళుగా మార్చేందుకు రంగం సిద్ధం చేస్తున్నారని మండిపడ్డారు. కృష్ణా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వింత సంజీవరెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టు కుటుంబంలో పుట్టి చివరి మజిలీ వరకు ఆ జెండా నీడనే ఉండి పనిచేయడం వల్లనే రోసిరెడ్డి జనం గుండెలో ఉంటారన్నారు. మంచి ఆశయంతో ముందుకు సాగిన మహనీయుల ఆశయాల బాటలో నడవాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వై. నరసింహారావు మాట్లాడుతూ రోసి రెడ్డి జీవిత విశేషాలను వివరించారు. ఆయన చూపిన బాటలో పయనిస్తామని హామీ ఇచ్చారు. తొలుత రోసిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు కళ్ళం వెంకటేశ్వరరావు, ఉంగుటూరు మండల కార్యదర్శి అజ్మీర వెంకటేశ్వరరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సభకు హాజరైన ప్రజలు, కార్యకర్తలు

మాట్లాడుతున్న వై. కేశవరావు

ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

ముగిసిన జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : ఏపీఎస్ ఆర్టీసీ వీసీ అండ్ ఎండి ఆదేశాల ప్రకారం జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు నిర్వహిస్తున్న జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల ముగింపు సభ ఏపీఎస్ఆర్టీసీ మచిలీపట్నం డిపో గ్యారేజ్ ఆవరణలో గురువారం జరిగింది. కృష్ణాజిల్లా ప్రజా రవాణా అధికారిణి ఏ. వాణీశ్రీ అధ్యక్షతన జరిగిన ఈ సభలో అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బి సత్యనారాయణ, కృష్ణా జిల్లా రవాణా అధికారి బి ఎస్ శ్రీనివాస్ నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదీర్ఘకాలం ప్రమాదరహితంగా బస్సులు నడిపిన ముగ్గురు డ్రైవర్లు కష్ణా జిల్లా స్థాయిలో అలాగే కష్ణా జిల్లా పరిధిలోని ఐదు డిపోల నుండి ప్రతి డిపోకు ముగ్గురు చొప్పున ప్రమాద రహిత డ్రైవర్లకు ప్రశంసా పత్రంతో పాటు నగదు బహుమతులు అందజేశారు. ఈ సమావేశంలో కష్ణాజిల్లా పరిధిలో ఉన్న అయిదు డిపో మేనేజర్లతో పాటు అన్ని క్యాటగిరీల ఉద్యోగులు, మచిలీపట్నం హెవీ వెహికల్ ట్రైనింగ్ కాలేజ్ నందు శిక్షణ తీసుకుంటున్న డ్రైవర్లు పాల్గొన్నారు. శిక్షణ పొందుతున్న డ్రైవర్లకు ఈ సందర్భంగా డ్రైవింగ్ మెళకువల సంబంధించిన మెటీరియల్ బహుకరించారు.

వివి ఇనిస్టిట్యూట్‌లో మహిళా దినోత్సవం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : విద్యార్థినిలు శారీరక సామర్థ్యంతో పాటు మానసిక ధైర్యంతో మెలగాలని జే ఆర్‌టి మాజీ అధ్యక్షురాలు లక్ష్మీ సుజాత అన్నారు. స్థానిక వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాలలో జాతీయ మహిళా దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్వచ్ఛంద సేవకురాలు లక్ష్మీ సుజాత ముఖ్యఅతిథిగా వ్యవహరించారు. ఈ సందర్భంగా లక్ష్మీ సుజాత మాట్లాడుతూ మహిళలు ఈ మధ్యకాలంలో అన్ని రంగాలలో ముందుకు దూసుకుపోతున్నారని, భవిష్యత్తులో అది కొనసాగాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. విద్యార్థినిలు శారీరక సామర్థ్యం తో పాటు మానసిక ధైర్యంతో మెలగాలని తెలిపారు. రేపటి భవిష్యత్తుకు విద్యార్థులు అలవర్చుకున్న క్రమశిక్షణ నేర్చుకున్న పరిజ్ఞానం పునాదిగా నిలబడు తుందని తెలిపారు. ముఖ్యఅతిధికి మెమెంటో బహుకరించి సత్కరించారు. ఈ కార్యక్రమంలోకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ లక్ష్మణరావు, ఉమెన్ గ్రీవియన్స్ రిడ్రెసెల్ కమిటీ చైర్ పర్సన్ కే పరిమళ ,అధ్యాపకులు డాక్టర్ ఎస్ కే అమీనాభి, డాక్టర్ పి.రవిష, డాక్టర్ టి ప్రశాంతి పాల్గొన్నారు.

లక్ష్మీ సుజాతను సత్కరిస్తున్న దృశ్యం

శ్రీసాయి శ్రీనివాస విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-ఉంగుటూరు : కృష్ణా జిల్లా అవనిగడ్డలో జరుగుతున్న సెంట్రల్ జోన్ పోటీల్లో పెద్దఅవుటపల్లిలోని శ్రీ సాయి శ్రీనివాస హైస్కూల్ విద్యార్థులు ప్రతిభకనపర్చారు. బి ప్రశాంతి (7వ తరగతి) 400 మీటర్ల పోటీలో 3వ స్థానం సాదించగా, ఎన్ దీపిక (7వ తరగతి) 3 కిలోమీటర్ల పోటీలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. జిల్లా స్థాయిలో ప్రధమ ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులను , వారికి తర్ఫీదు నిచ్చి విజయానికి కృషి చేసిన పిఇటీ కొడాలి గాంధీని పాఠశాల ప్రిన్సిపల్ కెజిఎస్ సాయిబాబా, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

భూముల రీసర్వే సందేహాల నివృత్తికి హెల్ప్‌లైన్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో భూముల రీసర్వే పైలెట్ ప్రాజెక్టు అమల వుతున్న 23 గ్రామాలలో రైతులు సందేహాల నివత్తి కోసం జిల్లా సర్వే కార్యాలయంలో ప్రత్యేకంగా హెల్ప్ లైన్ నెంబర్ ఏర్పాటు చేశారు. ఈ సర్వే మీద రైతులకు సందేహాలు, సమస్యలు ఉంటే కార్యాలయపు పనివేళలో ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు 94922 71542 నెంబర్‌ను సంప్రదించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ ఒక ప్రకటనలో తెలిపారు.

పారిశుధ్య సమస్య పరిష్కారానికి

నిరంతర పర్యవేక్షణ అవసరం : కలెక్టర్

ప్రజాశక్తి-ఉయ్యూరు : పారిశుధ్య నిర్వహణపై అధికారులు నిరంతర పర్యవేక్షణ ఉండాలని, మండల స్పెషల్ ఆఫీసర్లు ఆయా మండలాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు. ఉయ్యూరు మండలంలోని కాటూరు, కడవకొల్లు, కలవపాముల, గండిగుంట గ్రామాలలో ప్రతిరోజు నిర్వహిస్తున్న శానిటేషన్ ప్రక్రియ ను గురువారం ఉదయం 6 గంటలకే జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తడి పొడి చెత్త సేకరణ పనితీరును స్వయంగా పరిశీలించారు. డోర్ టు డోర్ తడి పొడి చెత్త సేకరణ సరిగ్గా జరగకపోవడం పట్ల కలవపాముల పంచాయతీ సెక్రెటరీ సాయిబాబా పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజారోగ్యం పరిసరాల పరిశుభ్రత పైనే ఆధారపడి ఉంటుందని అన్నారు. దీని దష్టిలో పెట్టుకొని గ్రామ, పట్టణ మున్సిపాలిటీలు,నగర పాలక సంస్థ పరిధిలో పారిశుధ్య సమస్య పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ప్రత్యేక కార్యాచరణ, నిరంతర పర్యవేక్షణతో నిత్యం చెత్త పేరుకుపోయే బ్లాక్ స్పాట్లను గుర్తించి పరిశుభ్రమైన ప్రాంతాలుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. శానిటేషన్ అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు సైడ్ కాలువలను, చెత్తకుప్పలను శుభ్రం చేయాలన్నారు. దోమల వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లడం, ఫాగింగ్ చేయడం నిర్వహించాలన్నారు.

మండల స్పెషల్ ఆఫీసర్లు బాధ్యత తీసుకోవాలి

పారిశుధ్య నిర్వహణ పర్యవేక్షణకు నియమించిన మండల స్పెషల్ ఆఫీసర్లు ఆయా మండలాల ఎంపీడీవోలు పంచాయతీ సెక్రెటరీ తో సమావేశాలు నిర్వహించి పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్పెషల్ ఆఫీసర్లు ఆయా మండలాల పరిధిలో శానిటేషన్ ప్రక్రియను ఉదయాన్నే ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆకస్మిక తనిఖీలలో కలెక్టర్ తో పాటు ఉయ్యూరు నగర పంచాయతీ కమిషనర్ పి. వెంకటేశ్వరరావు, ఎంపీడీవో జీఎస్ వి శేషగిరిరావు, తహసిల్దార్ సురేష్ కుమార్ ఉన్నారు.

చెత్తపై అధికారులకు సూచనలు ఇస్తున్న కలెక్టర్

బర్డ్ ఫ్లూ పట్ల అప్రమత్తంగా ఉన్నాం : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : బర్డ్ ఫ్లూ వ్యాధి అప్రమత్తత నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గురువారం సచివాలయంలోని ఆయన చాంబర్ నుండి ఈస్ట్, వెస్ట్, కాకినాడ, ఏలూరు, ఎన్టీఆర్,కృష్ణా, కర్నూలు జిల్లాల కలెక్టర్లు, పశుసంవర్ధ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ జిల్లాలో బర్డ్ ఫ్లూ పై ఎటువంటి కేసులు నమోదు కాలేదని, జిల్లా యంత్రాంగం పూర్తి అప్రమత్తతతో ఉన్నామన్నారు. పశుసంవర్ధక శాఖ అధికారులు, సిబ్బంది రాపిడ్ రెస్పాన్స్ టీమ్స్ గా ఏర్పడి జిల్లాలోని అన్ని పౌల్ట్రీ ఫార్ములలో తనిఖీలు నిర్వహించి రైతులకు బయో సెక్యూరిటీ మెజర్స్ పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. పశుసంవర్ధక వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్, పారా మెడికల్ సిబ్బందితో 18 బందాలుగా రాపిడ్ రెస్పాన్స్ టీమ్స్ గా ఏర్పాటుచేసి ప్రతిరోజు నిర్వహిస్తున్న తనిఖీలపై నివేదికను, సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందిస్తున్నారని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సిఎస్ కు వివరించారు. **ప్రజాశక్తి-ఘంటసాల** : ఘంటసాల ఎంపిడిఓ కార్యాలయంలో బర్డ్ ఫ్లూ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెటర్నరీ వైద్యులు మనోజ్ పంచాయతీ కార్యదర్శులు, వెటర్నరీ సిబ్బందికి, చికెన్ షాప్ యజమానులకు కోళ్ళ ఫారం యజమానులకు బార్డ్ ఫ్లూ వ్యాధిపట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో ఎంపిడిఓ సుబ్బారావు పాల్గొని పలు సూచనలు చేశారు.

స్వచ్ఛ సుందర చల్లపల్లికి విరాళం

విరాళం అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి లో నిర్వహిస్తున్న స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమం కోసం విశ్రాంత ఉపాధ్యాయులు, సీనియర్ సిటిజన్, స్వచ్ఛ కార్యకర్త రావూరి సూర్యప్రకాశరావు విరాళం అంద చేశారు. గురువారం ఉదయం చల్లపల్లిలో స్వచ్ఛ సుందర చల్లపల్లి కన్వీనర్ డాక్టర్ డీ.ఆర్.కే ప్రసాదును పద్మావతి ఆసుపత్రిలో కలిసి రూ.25 వేలు విరాళం అందచేశారు. చల్లపల్లి గ్రామ అభివద్ధికి, స్వచ్ఛత కోసం కృషి చేస్తున్న డీ.ఆర్.కే ప్రసాద్ - డాక్టర్ తరిగోపుల పద్మావతి దంపతులు, స్వచ్ఛ కార్యకర్తలకు ధన్యవాదములు తెలిపారు.

24 వరకు 'ఇంటింటా న్యాయ సేవలు'

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాను సారం కృష్ణాజిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యహా ఇంటింటా న్యాయసేవలు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కృష్ణాజిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి. రామకష్ణయ్య తెలిపారు. ఈ కార్యక్రమం ఈ నెల 10 న ప్రారంభమైందని, ఈనెల 24 తేదీ వరకు కొనసాగుతుందన్నారు. సదరు కార్యక్రమంతో ప్యానెల్ లాయర్లు, పారా లీగల్ వాలంటీర్లు, మెడికల్ డిపార్ట్మెంట్ ఏ ఎన్ ఎం లు ఇంటింటికీ వెళ్లి, బాలల సంక్షేమము మరి విభిన్న ప్రతిభావంతుల సౌకర్యాలు తెలియజేస్తారన్నారు. ఎవరైనా అట్టి పిల్లలు, సంబంధిత స్కూల్స్ కు వెళ్లనట్లయితే వారిని సదరు సంస్థలకు పంపే దిశగా వారికి తగు సలహాలు ఇస్తారన్నారు. అలాగే బాల్య వివాహ బాధిత ులను గుర్తించడం కూండా ఈ టీం సభ్యులు చేస్తున్నారన్నారు. కావున ఆయా గ్రామాల వారు ఈ టీంలు ఇంటికి వచ్చినపుడు వారికి సహకరించి తమ వివరాలను తెలియ చేయలని, తద్వారా ప్రభుత్వం అందించే ఆరోగ్య సంక్షేమ పథకాలు పొందవచ్చన్నారు.

15న ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం శ్రీ మల్లికార్జున హై స్కూల్లో ఈనెల 15వ తేదిన ఆస్టర్ రమేష్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు హెచ్ఎం. ఎన్. మాధవీలత తెలిపారు. గుండె వ్యాధులకు సంబంధించి సీనియర్ వైద్య నిపుణులు రోగులను పరీక్షించి సలహాలు ఇస్తారన్నారు. ఈసీజీ, స్కానింగ్, రక్త పరీక్షలు వంటి సదుపాయాలు కూడా ఉంటాయన్నారు. ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు శిబిరం కొనసాగుతుందని తెలిపారు. రోగులు ముందస్తుగా ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని చెప్పారు. అదేవిధంగా కంటి వైద్య శిబిరం కూడా జరుగుతుందన్నారు. గన్నవరం చుట్టుపక్కల గ్రామాల్లోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గన్నవరంలో అలర్టు

వైసిపి నేతల గృహ నిర్బంధం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్, విజయవాడ, గన్నవరం : మాజీ ఎంఎల్ఎ వంశీ అరెస్ట్ నేపథ్యంలో గన్నవరంలో పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. వైసిపి నేతలను గృహ నిర్బంధంలో ఉంచుతున్నారు. పార్టీ శ్రేణులను బయటకు రానివ్వడం లేదు. ప్రధాన ప్రాంతాల్లో భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. పార్టీ కార్యకర్తలు బయటకు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. గన్నవరంలోని ఆ పార్టీ నాయకుల్లో అలజడి రేగింది. టిడిపి కార్యాలయంపై దాడి కేసులో 20 మంది అరెస్టయి బెయిల్‌పై బయటకు వచ్చారు. మిగిలిన 50 మందిలో ఎక్కువమంది పరారీలో ఉన్నారు. ఈక్రమంలో వంశీ అరెస్టయ్యారని తెలియడంతో కేసుల్లో ఉన్న వారంతా భయాందోళన చెందుతున్నారు. ముందుస్తుగా గన్నవరంలో పోలీసులు రోడ్డుమీద పహారా కాస్తున్నారు.

మరికొన్ని కేసుల్లోనూ నిందితుడు

వల్లభనేని వంశీ మరికొన్ని కేసుల్లోనూ నిందితుడిగా ఉన్నారు. బాపులపాడు మండలం ఆరుగొలనులో టిడిపి నాయకుడు వేములపల్లి శ్రీనివాసరావు దుకాణాలను అక్రమంగా కూల్చివేసిన కేసులో ఏ2గా ఉన్నారు. ఉంగుటూరు మండలం తేలప్రోలులో ఎన్నికల సమయంలో ఎంఎల్ఎ యార్లగడ్డ వెంకట్రావుపై హత్యాయత్నం చేసిన కేసు, గన్నవరం మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు కాసరనేని రంగబాబుపై దాడి కేసు, హనుమాన్ జంక్షన్లో నకిలీ ఇళ్ల పట్టాల కేసుల్లో వంశీ నిందితుడిగా ఉన్నారు.

వైసిపి నేతలపై కేసులు

సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులుగా జిల్లాలోని పలు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పోటీ చేసిన నాయకులపై ఒకరి తర్వాత ఒకరిపై కేసులు నమోదవ్వడం, అరెస్టులు జరగడం ఆ పార్టీ శ్రేణులను ఆందోళనకు గురిచేస్తోంది. చంద్రబాబు ఇంటిపై దాడి ఘటనలో మాజీ మంత్రి, వైసిపి అభ్యర్థిగా పెనమలూరు నుండి పోటీ చేసిన జోగి రమేష్‌పై కేసు నమోదైంది. అగ్రిగోల్డ్ భూముల అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారంలో ఆయన కుమారుడు జోగి రాజీవ్‌తోపాటు ఆయన బంధువులపై కేసు నమోదైంది. గృహ నిర్మాణశాఖ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు కార్యాలయంపై ఎన్నికలకు ముందు దాడి ఘటనలో మాజీ మంత్రి కొడాలి నాని అనుచరులపైన కేసులు నమోదయ్యాయి. మచిలీపట్నంలోని గోడౌన్‌లో రేషన్ బియ్యం మాయం కేసులో వైసిపి జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని), ఆయన భార్య, ముఖ్య అనుచరులపై కేసులు నమోదయ్యాయి. తాజాగా మాజీ ఎమ్మెల్యే వంశీ అరెస్టు జరిగింది.

సత్యవర్ధన్‌ను కూటమి నేతలు బెదిరించారు : అవినాష్

వంశీ అరెస్టుపై వైసిపి ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ మాట్లాడుతూ వంశీపై పోలీసులకు ఫిర్యాదు చేసిన ముదునూరి సత్యవర్ధన్‌ను, ఆయన కుటుంబ సభ్యులను కూటమి నేతలు బెదిరించారని ఆరోపించారు. సత్యవర్ధన్ కోర్టులో కేసును ఉపసంహరించుకోవడాన్ని జీర్ణించుకోలేని కూటమి నేతలు ఆయనను, ఆయన కుటుంబ సభ్యులను బెదిరించారన్నారు. మాజీ ఎంఎల్ఎ మల్లాది విష్ణు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పౌరుల హక్కులను హరిస్తోందన్నారు. వంశీని పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని విమర్శించారు.

టిడిపిది కక్ష సాధింపే : కొడాలి నాని

'కక్షసాధింపు చర్యల్లో భాగంగా వంశీని ప్రభుత్వం అరెస్టు చేసింది. ఇది దుర్మార్గం. వంశీని అరెస్ట్ చేయొద్దంటూ కోర్టు ఉత్తర్వులిచ్చినా.. మరో కేసుపెట్టి అరెస్ట్ చేయడం హేయమైన చర్య. వంశీ అరెస్టును ఖండిస్తున్నా" అని మాజీ మంత్రి కొడాలి నాని పేర్కొన్నారు.

పెట్రేగిపోయారు : మంత్రి కొల్లు రవీంద్ర

గన్నవరంలో టిడిపి కార్యాలయంపై దాడి కేసులో చేసిన తప్పు నుంచి తప్పించుకునేందుకు మాజీ ఎంఎల్ఎ వల్లభనేని వంశీ మరో నేరానికి పాల్పడ్డారని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. గతంలో వైసిపి నేతలు అధికారం అండతో కృష్ణాజిల్లాలో పెట్రేగిపోయారని వివరించారు.

వంశీ కాల్ డేటా బయటపెట్టాలి : ఉమా

వల్లభనేని వంశీ పాపాలపుట్ట బద్ధలైందని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. అరెస్ట్ సమయంలో వంశీ ఎవరితో ఫోన్లో మాట్లాడారో బయటపెట్టాలని దేవినేని డిమాండ్ చేశారు.

వంశీని టిడిపి నేతలు టార్గెట్ చేశారు : మాజీ ఎంఎల్ఎ

వైసిపి నాయకులు, నందిగామ మాజీ ఎంఎల్ఎ మొండితోక జగన్మోహన్‌రావు మాట్లాడుతూ.. వంశీని టిడిపి నేతలు టార్గెట్ చేశారని మండిపడ్డారు. మంత్రి లోకేష్ చెప్పడం వల్లే అక్రమ కేసులు బనాయించారని, ఇలాంటి విష సంస్కృతిని అందరూ ఖండించాలని అన్నారు.

వంశీని ఆస్పత్రికి తీసుకెళుతున్న పోలీసులు

వంశీ అరెస్ట్ చెల్లదు : న్యాయవాది చిరంజీవి

సుప్రీంకోర్టు నిబంధనలను పోలీసులు పాటించడం లేదని వంశీ తరపు న్యాయవాది చిరంజీవి అన్నారు. వల్లభనేని వంశీ అరెస్టు చెల్లదన్నారు. వంశీ లాయర్‌నని చెప్పినా లోపలికి అనుమతించడం లేదు" అన్నారు.

తప్పించుకోలేరు : వెనిగండ్ల

తప్పు చేసిన వారేవరూ తప్పించుకోలేరని గుడివాడ ఎంఎల్ఎ వెనిగండ్ల రాము వ్యాఖ్యానించారు. ఎవరైనా చట్టానికి అనుగుణంగానే నడుచుకోవాలన్నారు.

వంశీ అరెస్ట్ సక్రమమే : గద్దె

వంశీ అరెస్ట్ సక్రమమేనని విజయవాడ తూర్పు ఎంఎల్ఎ గద్దె రామమోహన్ అన్నారు. వంశీ ఒక నేరాన్ని చేసి దాని కప్పిపుచ్చడానికి మరికొన్ని నేరాలకు పాల్పడ్డారని తెలిపారు. పటమట అశోక్‌నగర్‌లోని తన కార్యాలయంలో గద్దె మీడియాతో మాట్లాడుతూ రాజకీయాల్లో హత్యలు ఉండవు, కేవలం ఆత్మహత్యలే ఉంటాయని రాజకీయ అనుభవజ్ఞులు చెప్పేవారని, దానికి వల్లభనేని వంశీ నిదర్శనంగా నిలుస్తున్నారని అన్నారు. మీడియా సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి చెన్నుపాటి గాంధీ, కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్ పాల్గొన్నారు.

గన్నవరంను భ్రష్టు పట్టించిన వంశీ : యార్లగడ్డ

ఎంతో మంది మహనీయులు ప్రాతినిధ్యం వహించిన గన్నవరం గడ్డను వంశీ భ్రష్టు పట్టించారని స్థానిక ఎంఎల్ఎ యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. చేసిన తప్పులను వంశీ ఒప్పుకోవాలన్నారు. తప్పు చేసిన వారికి శిక్ష తప్పదన్నారు.

చట్టం నుండి తప్పించుకోలేరు : కొనకళ్ల

వంశీ చట్టం నుండి తప్పించుకోలేరని ఆర్‌టిసి చైర్మన్ కొనకళ్ల నారాయణ రావు అన్నారు. మచిలీపట్నంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ టిడిపి కార్యాలయంపై దాడి చేయించిన వంశీ తమ పార్టీ నేతలపైనే తప్పుడు కేసులు పెట్టించి వేధించారని తెలిపారు.

15, 16 తేదీల్లో నాటికల పోటీలు

విజయవాడ: యూత్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ ఫోరం, కళా విపంచి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక హనుమంతరాయ గ్రంథాలయంలో 15, 16 తేదీల్లో తెలుగు రాష్ట్రాల స్థాయి ఆహ్వాన నాటికల పోటీలు జరగనున్నాయి. నిర్వహణ సంఘం కార్యవర్గ సభ్యుడు డి.వి.చంద్రశేఖర్ గురువారం సాయంత్రం పోటీల వివరాలు పాత్రికేయులకు తెలిపారు. శనివారం సాయంత్రం 5.45 గంటలకు మహతి ఆర్ట్ క్రియేషన్స్, హైదరాబాద్ వారి "ఉక్కు సంకెళ్లు", రాత్రి 8 గంటలకు హేలాపురీ కల్చరల్ అసోసియేషన్, విజయవాడ వారి "సారీ రాంగ్ నంబర్", రాత్రి 9 గంటలకు న్యూ స్టార్స్ మోడరన్ థియేటర్, విజయవాడ వారి 27వ మైలు రాయి నాటికలు ప్రదర్శిస్తారు. ఆదివారం సాయంత్రం 5.30 గంటలకు తెలుగు కళాసమితి, విశాఖ వారి "నిశ్శబ్దమా నీ ఖరీదు ఎంత", రాత్రి 7 గంటలకు శ్రీ సాయి ఆర్ట్స్, కొలకలూరు వారి "జనరల్ బోగీలు", రాత్రి 8.15 గంటలకు ఉషోదయా కళానికేతన్, కాట్రపాడు వారి "కిడ్నాప్" నాటికలు ప్రదర్శిస్తారని చంద్రశేఖర్ వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కళాకారులు నరేన్, కత్తి శ్యామ్, జి వి రంగారెడ్డి, ఈవన రమేష్ బాబు, భాగ్యరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ: స్థానిక సింగ్‌నగర్ ఎంకె భేగ్ మునిసిపల్ హైస్కూల్‌లో అంగన్‌వాడీ కార్యకర్తలకు గురువారం శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణ తరగతులు ఆఫ్ లైన్, ఆన్‌లైన్ ద్వారా జరుగుతున్నాయి. ఈ నెల 13,14,15 తేదీల్లో జరుగుతున్న ఈ తరగతుల్లో అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్, ఆహార విద్య ద్వారా అంగన్‌వాడీల బలోపేతానికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ అర్బన్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీలక్ష్మీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఎసిడిపిఒ జ్యోత్స్న అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ వి విజయ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

క్యాంటీన్ తొలగింపు

ప్రజాశక్తి-వన్‌టౌన్: శ్రీ దుర్గామల్లేశ్వరుల దర్శనార్థం వచ్చే యాత్రికుల రాకపోకలకు అడ్డంకిగా ప్రధాన మార్గమైన కనకదుర్గానగర్లో ఉన్న క్యాంటీన్‌ను గురువారం తొలగించారు. దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధి పనుల నేపథ్యంలో వాహనాల రాకపోకలు, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని, భక్తుల సౌకర్యమే ప్రధానమని భావించి, మరియు సదరు క్యాంటీన్ లీజు పిరియడ్ కూడా ముగిసినందున ఆలయ కార్యనిర్వాహణాధికారి వారి ఉత్తర్వులు ప్రకారం దేవస్థాన లీజెస్ విభాగం, ఇంజనీరింగ్ అధికారులు క్యాంటీన్ షెడ్ ను తొలగించి అపరిశుభ్రంగా ఉన్న ఆ ప్రదేశంను శుభ్రం చేయించారు.

జెఈఈ మెయిన్స్‌లో ఆకాష్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: జెఈఈ మెయిన్స్ 2025 ఫలితాలలో విజయవాడ ఆకాష్ ఇన్స్టిట్యూట్ విద్యార్థులు జాతీయ స్థాయిలో ఓపెన్ కేటగిరీలో నూరు శాతం పర్సంటైల్ సాధించారని ఆకాష్ ఇన్స్టిట్యూట్ స్టేట్ హెడ్ జె. ఆర్. వి. ఎస్. ఎస్. మూర్తి తెలిపారు. బెంజి సర్కిల్ వద్ద గల ఆకాష్ ఇన్స్టిట్యూట్ నందు అత్యధిక పర్సంటైల్ సాధించిన విద్యార్థుల అభినందన సభ గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ విద్యార్థులు ప్రతి ఏటా జె ఈ ఈ మెయిన్స్ లో అత్యధిక ఫలితాలు సాధిస్తున్నారని అన్నారు. వై. మధుసూదన రెడ్డి, 99.89., ఎస్.వంశీ కృష్ణ 99.89., కొత్తపల్లి నిఖిల్ సాయి 99.59, ఉజ్వల్ బాపన్న దొర పదాల 99.56, నిదీష్ యామినేని 99.54 పర్సంటైల్ సాధించినట్లు తెలిపారు. తమ వద్ద అనుభవజ్ఞులైన అధ్యాపకులు వల్లనే మంచి ఫలితాలను అందిస్తున్నామని అన్నారు. ఐ ఐ టి. జె ఈ ఈ లో విద్యార్థులను జాతీయ స్థాయిలో ప్రతిభ సాధించేందుకు గాను విజయవాడ నగరంలో ప్రత్యేకంగా

క్యాంపస్ ను ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆకాష్ ఇన్స్టిట్యూట్ విజయవాడ, గుంటూరు అసిస్టెంట్ డైరెక్టర్ సి.హెచ్. వి. ఎస్. నరేష్., అకడమిక్ డైరెక్టర్ జితేంద్ర శర్మ.,సెంటర్ హెడ్ కె.మహేంద్ర పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి అమలుకు సహకరించాలి

- అభ్యర్థులతో ఆర్ఒ నాగలక్ష్మి

ప్రజాశక్తి - గుంటూరు : ఉమ్మడి కృష్ణా–గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం శాసనమండలి ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల సంఘం నిర్దేశించిన ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం ప్రచార కార్యక్రమాలు, ఇతర పోలింగ్ ప్రక్రియలు నిర్వహించుకోవాలని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీలో ఉన్న అభ్యర్థులు, వారి ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నాగలక్ష్మి మాట్లాడుతూ ఓటర్లకు పోలింగ్ బూత్ వివరాలు తెలియచేస్తు స్లిప్‌లు పంపిణీ చేయిస్తున్నట్లు తెలిపారు.

భావితరాల భవిష్యత్తును కాపాడాలి

ప్రజాశక్తి-వన్‌టౌన్: సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రిస్ప్, యస్ పి వై ఎమ్ స్వచ్ఛంద సంస్థల సహకారంతో యువత లో మాదకద్రవ్యాల వినియోగానికి చెక్ పెట్టేందుకు మూడు రోజులుగా కొత్తపేట కేబీఎన్ కళాశాలలో జరుగుతున్న 'నవచేతన' అవగాహన సదస్సు గురువారం ముగిసింది. ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, కే బీ ఎన్ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నారాయణ రావు చేతుల మీదుగా అవగాహన సదస్సులో పాల్గొన్న ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఢిల్లీకి చెందిన ప్రముఖ ట్రైనర్లు గ్యారీ రైడ్, అహ్మద్ బిలాల్, డాక్టర్ సునీల్ కుమార్ లు పశ్చిమ లోని వివిధ పాఠశాలల, కళాశాలల ఉపాధ్యాయులకు , విద్యార్థినీ విద్యార్థులకు మాదకద్రవ్యాలు అలవాటు పడితే వచ్చే పర్యావసనాలపై" నవ చేతన "అవగాహన సదస్సు ద్వారా అవగాహన కల్పించారు. యస్‌పివైఎమ్ ట్రైనర్ గ్యారీ రైడ్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే పాఠశాలల్లో మాదక ద్రవ్యాల వినియోగంపై అవగాహన కల్పించడం మరింత విస్తృతం చేయాలన్నారు .ఆ దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత గా ఈ మాదక ద్రవ్య వ్యతిరేక



కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వెళుతూ మంచి ఫలితాలు రాబడతారని ఆశించారు. ఈ కార్యక్రమంలో సుజనా ఫౌండేషన్ ఆపరేషన్స్ హెడ్ వీరమాచనేని కిరణ్, హరీష్, మంతెన తరుణ్, చింతా బాబీ క్రిస్ప్ స్వచ్ఛంద సంస్థల సిబ్బంది మనీషా, నేహా తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణరావును గెలిపించాలని ప్రచారం

అవనిగడ్డ మండలంలో...



మొవ్వ మండలంలో...

ప్రజాశక్తి-చల్లపల్లి (మొవ్వ) : కృష్ణా-గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టబద్దల నియోజకవర్గం పిడిఎఫ్ అభ్యర్థి ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు గెలిపించాలని కోరుతూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గురువారం మొవ్వ మండలంలోని నిడమోలు, వీరాయ లంక, గూడపాడు గ్రామాలలో వివిధ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, వైద్యశాలలో ప్రచారం నిర్వహించి నిరంతరం ప్రజా సమస్యల కోసం పోరాడే నాయకుడు కేస్ లక్ష్మణరావు గెలుపుకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధ్యాపకులు, పెన్షనర్లు నిరుద్యోగులు, కార్మికులు, కర్షకులు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి విజయం చేకూర్చాలని కోరారు. ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు, సిఐటియు మండల కార్యదర్శి కాకి రాజశేఖర్, సిఐటియు నాయకులు సిహెచ్ సుబ్రమణ్యం, రైతు నాయకులు మద్దుల బసవయ్య, సిఐటియు నాయకులు సిహెచ్ సుబ్రమణ్యం, కొడాలి శ్రీనివాసరావు, వెంకటాద్రి, దోవ రమేష్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** ఈనెల 27న కష్ణా గుంటూరు ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎన్నికలలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా పిడిఎఫ్ బలపరిచిన కె ఎస్ లక్ష్మణరావు గెలిపించాలని రెండవ రోజు గురువారం ప్రజాసంఘాలు విస్తృతంగా ప్రచారం నిర్వహించాయి. ఈ ప్రచారంలో కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ముద్రాపు పోలి నాయుడు, విశ్రాంతి ఉపాధ్యాయులు బేతు వెంకటేశ్వరరావు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** గుడివాడ పట్టణంలో మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కేసు లక్ష్మణరావు కి మొదటి ప్రాధాన్యత ఓటును వేయాలని పర్యటించారు. ఈ సందర్భంగా పట్టణంలోని నలంద, ఏజికే, ఎస్ పి ఎస్, ఏకేటిపిఎం, గాంధీ మున్సిపల్, బేతవోలు హై స్కూల్, ఎస్బిఐ, ఆర్ డి ఓ,ఎం ఆర్ ఓ, ఎల్ఐసి తదితర కార్యాలయాలకు వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ సి పి రెడ్డి, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు, రిటైర్డ్ ఉపాధ్యాయులు బండి గోవర్ధన్, ప్రజా సంఘాల నాయకులు రేపాని కొండ, కష్ణ కిషోర్, ఎల్ సురేంద్ర, స్థానిక ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని కెఎస్ లక్ష్మణరావును గెలిపించాలని కోరారు.

గుడివాడలో పాల్గొన్న బొడ్డు నాగేశ్వరరావు

కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు

ఘనంగా గీతాంజలి స్కూల్ సిల్వర్ జూబ్లీ వేడుకలు

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ (గన్నవరం) : బాపులపాడు మండలం వీరవల్లి గీతాంజలి పాఠశాల సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ పిల్లా అనితా రామారావు, డీఈవో పి.వి.జే రామా రావు, సిఐ సత్యనారాయణ లంక సురేంద్ర మోహన బేనర్జీ తదితరులు హాజరయ్యారు. స్కూల్ ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ మన్మోహన్ మాట్లాడుతూ 25 ఏళ్లుగా గీతాంజలి విద్యా సంస్థ స్థాపించిన నాటి నుండి ఇప్పటి వరకు సాధించిన ప్రగతిని అలాగే ఎంతో విద్యా కుసుమాల ను తయారుచేసిన విషయాలు గురించి వివరించారు. చదువుతో పాటు వివిధ అంశాల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. విద్యార్థులు సాంప్రదాయ నత్యాలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో గుండపనేని ఉమా వరప్రసాద్, ఎంపిటీసిలు అమతవల్లి సూర్యనారాయణ ,నిర్మల నందమూరి కష్ణప్రసాద్ కోడేబోయిన బాబీ ఎస్ ఐ శ్రీనివాసరావు, ఎంఈవో రాంబాలసింగ్ పాల్గొన్నారు.

క్రీడా పరికరాలు అందిస్తున్న దృశ్యం

వసతిగృహాలకు క్రీడా పరికరాలు సరఫరా

ప్రజాశక్తి-అవనిగడ్డ : సాంఘిక సంక్షేమ శాఖ అవనిగడ్డ సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల్లో గల 10 బాలబాలికల వసతి గృహాల్లో విద్యార్థిని విద్యార్థులకు క్రీడా పరికరాలు సరఫరా చేశారు. హై స్కూల్ విద్యార్థులతో పాటు కళాశాల విద్యార్థులకు కూడా 10 రకాల క్రీడా పరికరాలను సాంఘిక సంక్షేమ శాఖ సరఫరా చేసినట్లు ఎస్‌డబ్ల్యూఓ బి మోహన్‌రావు తెలిపారు. ఇందులో విద్యార్థులు ఆడుకునేందుకు క్యారం బోర్డులు, చెస్ బోర్డులు, షటిల్ బ్యాట్లు, త్రో బాల్స్, టెన్నికాయిట్,రింగులు, జావలం, త్రో షాట్ ఫట్ స్కిప్పింగ్, రూప్స్, వాలీబాల్, నెట్ లను ప్రతి వసతి గృహానికి అందజేసినట్లు ఏఎస్‌డబ్ల్యూ ఓ తెలిపారు.

రైతులకు విశిష్ట సంఖ్య నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి-చల్లపల్లి : సొంత భూమి గల రైతులు తమ పొలం ఉన్న రెవెన్యూ గ్రామ పరిధిలోగల రైతు సేవా కేంద్రాలలో గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా విశిష్ట సంఖ్య నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారిణి.జి సాయి సింధు తెలిపారు. స్థానిక కేంద్రాలయంలో గురువారం ఆమె రైతులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సొంత భూమి గల రైతులకు ఆధార్ తరహా యూనిక్ ఐడి నమోదు చేయాలని ఆదేశాలు జాతీయ చేసిందన్నారు. దీని ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ రైతులకు అందజేసే పలు రాయితీలు ఎరువులపై సబ్సిడీలు, పంటల బీమా, పెట్టుబడి సాయం, అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ వంటి పథకాలకు విశిష్ట సంఖ్య (ఫార్మర్ రిజిస్ట్రీ) నమోదు ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. కావున రైతులు ఆయా గ్రామాల్లో గల రైతు సేవ కేంద్రాలలో భూమి యొక్క పాస్ పుస్తకం జిరాక్స్ లేదా 1 బి, ఆధార్ కార్డు, ఆధార్ నెంబర్ లింక్ అయిన ఫోను తీసుకెళ్లి రైతు విశిష్ట సంఖ్య (ఫార్మర్ రిజిస్ట్రీ) 11 అంకెల యూనిక్ ఐడి నమోదు చేయించుకోవాలని సూచించారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** ఆరు కలం కష్టపడి పంటలు పండించే రైతులు పంటకు గిట్టుబాటు ధర రావాలన్నా,ఫసల్ బీమా యోజన కావాలన్నా, అన్నదాత సుఖీభవ పథకాలు అందాలంటే రైతులందరూ తప్పక అగ్రి స్టాక్ ఫార్మర్ యాప్‌లో పేర్లు నమోదు చేయించుకోవాలని పమిడి ముక్కల వ్యవసాయ అధికారి గణేష్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన మండలంలోని అగ్నిపర్రు రైతు సేవా కేంద్రంలో రైతులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రతి రైతు 11 అంకెల గల విశిష్ట నెంబరు పొందాలని అన్నారు.

పమిడిముక్కల మండలంలో నెంబరు నమోదు చేస్తున్న దృశ్యం

డంపింగ్ యార్డులా దోసపాడు ఛానెల్

- పేరుకుపోయిన గుర్రపుడెక్క

ప్రజాశక్తి-నందివాడ : సాగునీరు సాఫీగా సాగాలంటే కాలువలు శుభ్రంగా ఉండాలి. పంట కాలువల్లో పెరిగిన పిచ్చిచెట్లను మాత్రం పట్టించుకోవడం లేదు. సీజన్‌కు ముందే నిర్వహణ చేయాల్సిన ఇరిగేషన్ శాఖ కాల్వ కాంట్రాక్టరు సీజన్ ప్రారంభమవుతున్నా మేల్కోలేదు. ఏళ్ళు గడిచినా ఇదే తంతు. అల్లుకున్న గుర్రపుడెక్క, పేరుకున్న చెత్త చెదారం, ఇలా సాగునీటి కాలువల వ్యవస్థ.. అస్తవ్యస్తంగా తయారైంది. దోసపాడు ఛానెల్ నందివాడ, తుమ్మలపల్లి, వెంకట రాఘవపురం, వెన్ననపూడి, పెదవిరివాడ, కుదరవల్లి, ఇలపర్రు సాగుకు ఆధారమైన పంటకాల్వ. ప్లాస్టిక్ వ్యర్థాలు, పాలిథీన్ సంచులు, పిల్లల డైపర్లు.. ఇలా ఒకటేంటి.. ఇదో డంపింగ్ యార్డులా తయారైంది. కనుచూపు మేరలో గుర్రపుడెక్క పేరుకుపోయింది. పోనీ.. కాలువ గట్లైనా చక్కగా ఉన్నాయా అంటే అదీలేదు. ఏపుగా పెరిగిన కంపచెట్లతో అస్తవ్యస్థంగా తయారయ్యాయి. మొత్తంగా ఇవి పంట కాల్వలని కొత్త వ్యక్తులు కనిపెట్టలేని దుస్థితికి చేరాయి. కొన్నేళ్లుగా.. పూడిక తీయించక.. కాల్వలు ఇలా రూపురేఖలు కోల్పోతున్నాయి. దిగువనవున్న గ్రామ ప్రజలకు పేరుకుపోయిన చెత్త చెదారం నీటి ప్రవాహానికి అడ్డుగా ఉండటం వలన సాగునీరురాక ప్రజలు నీటి కోసం ఎదురు చూపూలు చూస్తున్నారు.

పేరుకుపోయిన తూడు గుర్రపుడెక్క

పేరుకుపోయిన చెత్తాచెదారం

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి-పమిడిముక్కల : దేశాన్ని అన్ని రంగాల్లో గతంలో కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకు వెళ్లిందని, రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆదివాసి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్య క్షులు బాణావతు భుజంగం నాయక్ అన్నారు. గురు వారం పమిడిముక్కల మండలంలోని కూడేరు గ్రామంలో ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ అనేక సంక్షేమ ఫలాలను అందించిందని తెలిపారు. ప్రభుత్వం సూపర్ సిక్స్ అమల్లో విఫలమైందని విమర్శించారు. షర్మిల నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ లో అనేక పోరా టాలు చేస్తామని అన్నారు. మరల ఆదివాసి కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్ష పదవి తనకే ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నంద న్‌రావు, నాయకులు మురళి మోహన్‌రావు కృతజ్ఞతలు తెలిపారు.

రహదారులపై చెత్త వేస్తే కఠిన చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : నగరంలోని హెూటల్స్, రెస్టారెంట్లు, టీ స్టాల్ నిర్వహకులు చెత్తను రహదారులపై వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ హెచ్చరించారు.పారిశుధ్యపనులను క్షేత్రస్థాయిలో పరిశీలించడంలో భాగంగా గురువారం ఉద యాన్నే జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మచిలీపట్నం నగరపాల సంస్థ పరిధిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలో మూడు స్తంభాల సెంటర్ వద్ద టీ స్టాల్ నిర్వహికులు టీ కప్పులను, పేపర్ ప్లేట్లను రహదారులపై ఎక్కడపడితే అక్కడ వేయటం పట్ల కలెక్టర్ ఆగ్రహ వ్యక్తం చేశారు. శానిటేషన్ విషయంలో ఎవరిని ఉపేక్షించేది లేదని, అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు జరిమానా విధించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

సమస్యల పరిష్కారానికి కృషి : వెనిగండ్ల

ప్రజాశక్తి-నందివాడ : గ్రామాల్లోని సమస్య లను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు పేర్కొన్నారు. నందివాడ మండలంలోని దండిగనపూడి, పొనుకుమాడు, గండేపూడి గ్రామాల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గురువారం సాయంత్రం వితతంగా పర్యటించారు. పర్యటనలో భాగంగా ఆయా గ్రామస్థులతో సమావేశాలు నిర్వహిస్తూ సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. చెరువుల మీదుగా విద్యుత్తు లైన్లు ఉండడంతో వర్షాకాలంలో విద్యుత్ సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని, అదేవిధంగా గ్రామంలో తాగునీటి సమస్య ఉందని దండిగానపూడి గ్రామస్తులు తమ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, దండిగానపూడి గ్రామ టిడిపి నాయకులు బుసనబోయిన జగన్, ఉబ నాగరాజు, ఉబా గ్రేసమ్మ, లేళ్ల నాగేశ్వరమ్మ, ఎరుకపాటి సుధారాణి, కుర్మా అనుష పాల్గొన్నారు.

ఆర్‌టిఓ కార్యాలయం వద్ద ఆందోళన

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం ఆర్‌టిఓ కార్యాలయం వద్ద వాహన చోదక యోగ్యత కోసం వచ్చిన అర్జీదారులు ఆందోళనకు గురవుతున్నారు. ఉదయం 10 గంటల నుండి మూడు గంటల వరకు వాహన చోదకయోగ్యత టెస్ట్ డ్రైవ్ నిర్వహించగా 15 మంది పాల్గొంటే కనీసం ఒకరికి కూడా వాహన చోదక యోగ్యత పొందలేదు. మొత్తం తొమ్మిది సెన్సార్లు ఏర్పాటు చేయగా వాహనందారుడు టెస్ట్ డ్రైవ్ చేసే సమయంలో ఏ ఒక్క సెన్సార్ వద్దనైనా పొరపాటుగా వెళితే లైసెన్స్ ఆగిపోతుంది. అలాగే సిబ్బంది ఇచ్చిన సెన్సార్ ను చూపించి లైట్ వెలిగిన తర్వాత మాత్రమే ముందుకు వెళ్లవలసి వుండగా దానిని మర్చిపోయిన లైసెన్సు లేనట్టే. ఏ ఒక్క సెన్సార్ వర్ధనైనా పొరపాటుగా లైట్ వెళ్లకుండా ముందుకు వెళితే, అంతే సంగతులు. డ్రైవింగ్ టెస్ట్లో వాహనదారుడు ఫెయిల్ అయినట్లే అవుతుంది. దీంతో వాహన చోదక యోగ్యత అర్జీదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.పైగా కొత్తగా ఏర్పాటు చేసిన సెన్సార్ వ్యవస్థను ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పి ప్రైవేటీకరణ చేయడం ఏమిటని వాహనదారులు మండిపడుతున్నారు. చుట్టుపక్కల ఎక్కడా లేని ఈ సెన్సార్ వ్యవస్థ, గన్నవరం ఆర్టీవో కార్యాల యంలోనే ఏర్పాటు చేయటానికి అంతర్యం ఏమిటని వాహనదారులు వాపోతున్నారు.

మూడు నెలల్లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్

ఆటోనగర్ ప్రతినిధుల సమావేశంలో ఎంపి శివనాథ్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఆటోనగర్‌లో ఆటో మొబైల్ రంగంపై ఆధారపడి జీవిస్తున్న లక్షమంది కార్మికులకి మారిన టెక్నాలజీకి అనుగుణంగా నైపుణ్యం పెంపొందించుకునేందుకు కావాల్సిన స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ఆటోనగర్‌లోనే మూడు నెలల్లోనే ఏర్పాటు చేయిస్తానని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. గురునానక్ కాలనీ విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో గురువారం ఆటోనగర్‌లో వున్న 32 ఆటో మొబైల్ అసోసియేషన్స్ నాయకులతో ఎంపి కేశినేని శివనాథ్ సమావేశం అయ్యారు. అసోసియేషన్స్ క్లస్టర్స్‌గా ఏర్పడితే కలిగే ప్రయోజనాలు, కేంద్ర ప్రభుత్వం అందించే సబ్సిడీ వివరాలు తెలిపారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ నుంచి నిడమానురు వరకు ఫ్లైఓవర్ పనులు, అలాగే మెట్రో పనులు ప్రారంభమైన ఆటోనగర్‌లోకి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. మరో రెండు నెలల్లో అమరావతి పనులు ప్రారంభం అవుతాయని, ఆ పనులకు ట్రాన్స్‌పోర్ట్ చాలా కీలకమని, ఆటోమొబైల్ రంగం ఇందుకు సిద్దంగా ఉండాలని అన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో అత్యధిక మంది యువతకి ఉపాధి చూపించటమే తన ధ్యేయమని, ఆటో మొబైల్ రంగానికి రాబోయే కాలంలో మంచి భవిష్యత్తు ఉందని, అందుకు తగ్గట్టుగా ఆటోనగర్ వర్కర్స్ అందరూ టెక్నికల్‌గా అప్ గ్రేడ్ కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా లారీ ఓనర్స్ అసిసోయేషన్ ప్రెసిడెంట్ నాగమోతు రాజా, ఐలా మాజీ చైర్మన్ సుంకర దుర్గాప్రసాద్, మెకానిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గంధం వెంకటేశ్వర్లు (కొండ), ఎఫ్ఐపి ప్రెసిడెంట్ నెల్లి వెంకటేశ్వరరావు, పెయింటర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీరాచారి, టైర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు బాబా, టింకరింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు చమట పూర్ణ, ఐలా కో-ఆప్షన్ సభ్యులు బాహుబలేంద్ర కోటేశ్వరరావు, హెచ్ఎమ్‌సి మినీ ట్రక్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అసీఫ్ బాషా, వివిధ అసోసియేషన్ల నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపి శివనాథ్

16న జనసేన సమావేశం : సామినేని

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఈ నెల 16వ తేదీ విజయవాడలో జరగనున్న జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎన్టీఆర్ జిల్లా జనసేన జనసేన పార్టీ అధ్యక్షులు సామేని ఉదయభాను కోరారు. పట్టణంలోని విజయవాడ రోడ్డులోని జనసేన పార్టీ కార్యాలయ ఆవరణలో గురువారం జగ్గయ్యపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుల, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉదయభాను మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు పిబి సిద్ధార్థ ఆడిటోరియంలో జరిగే సమావేశానికి జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబు, సీనియర్ నేతలు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశానికి సంబంధించిన గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త బాడిశ మురళీకృష్ణ, ఉమ్మడి కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులు బొలియశెట్టి శ్రీకాంత్, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర రావు, మార్కెట్ యార్డు చైర్మన్ మానేపల్లి బ్రహ్మం, పెనుగంచిప్రోలు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి అమ్మవారి దేవస్థానం చైర్మన్ జంగాల శ్రీనివాసరావు(వాసు), తిరుమలగిరి వేంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కొమరగిరి భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

ప్రజాశక్తి-మైలవరం

రైతులకు ప్రభుత్వం ఇచ్చే ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య కొరకు రైతు సేవా కేంద్రాలలో వ్యవసాయ, ఉద్యానవన సహాయకులను సంప్రదించాలని సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.శ్రీనివాసరావు సూచించారు. మైలవరం మండలంలోని వెల్వడం గ్రామాల్లో జరుగుతున్న నమోదు కార్యక్రమాన్ని గురువారం ఆయన పరిశీలించి విఎఎ లకు తగు సలహాలు, సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో భూమి ఉన్న ప్రతి రైతుకు ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేయటం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఉన్నారు .రైతు గుర్తింపు సంఖ్యను రైతు రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసి ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, వ్యవసాయ సంబంధించిన సేవలను ఈ పోర్టల్ ద్వారా రైతులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. భూ ఆధారిత పథకాలైన పీఎం కిసాన్,అన్నదాత సుఖీభవ,పంట భీమా,రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు తదితర పథకాలు రైతులు నేరుగా పొందే అవకాశం ఉంటుందన్నారు.

కంప్యూటర్ బహూకరణ

ప్రజాశక్తి-నందిగామ: లింగాలపాడు గ్రామ పంచాయతీకి శ్రీ లక్ష్మీ పేరంటాళ్ల దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త చిరుమామిళ్ళ వెంకట లక్ష్మీ సాయిబాబు తండ్రి చిరుమామిళ్ల మోహనరావు జ్ఞాపకార్థం రూ.20 వేలు విలువ చేసే కంప్యూటర్‌ను విరాళంగా గురువారం బహుకరించారు. గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సాయిబాబు సూచించారు. ఈ సందర్భంగా లింగాలపాడు గ్రామ పంచాయతీ కార్యదర్శి కె. సీతారామిరెడ్డి దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీ రంగ నాయకుని కళ్యాణోత్సవం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని శ్రీ భూగోదా సమేత రంగనాయక స్వామి వార్షిక కళ్యాణ మహోత్సవం బుధవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. ప్రముఖ షరాబు వర్తకులు శ్రీరాం రాజగోపాల్ దంపతులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త శ్రీరాం బదరీ నారాయణ, ఆలయ కార్యనిర్వహణ అధికారి సి.జయప్రకాష్ పర్యవేక్షణలో ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు శ్రీరాం సుబ్బారావు, శ్రీరాం వివేకానంద, చేగు బదరీ నారాయణ పాల్గొన్నారు.

జెఈఈ మెయిన్స్‌లో మెరిసిన చైతన్య విద్యార్థులు

ప్రజాశక్తి- నందిగామ: జేఈఈ మెయిన్స్‌లో చైతన్య విద్యా సంస్థల విద్యార్థులు ప్రతిభ చాటారు. వరుసగా 1, 2, 3 4 ర్యాంకులు సొంతం చేసుకున్నారు. ఆల్ టైమ్ రికార్డు వెస్ట్ ఎన్టీఆర్ జిల్లా ఫస్ట్ వి.హాసిని 99.60 శాతం సాధించారు. పి.జస్మిత (98.78), రమేష్ (98.33), భువన శ్రీ (97.21) సాధించి సత్తా చాటారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, నందిగామ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి విద్యార్థులను దుస్సాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఇదే పట్టుదలతో భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు.

సమ్మర్ క్యాంపు బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని చిల్లకల్లు రోడ్డులో రిలయన్స్ మార్ట్ ప్రక్కన గల ఎస్బిఐ ఎటిఎం పైన పట్టణానికి చెందిన సెన్సే పూజ, ఫిల్మ్ డాన్సర్ అఖిల్ సారథ్యంలో మార్చి 17వ తేదీ నుండి ప్రారంభించనున్న వారియర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ సమ్మర్ క్యాంప్ బ్రోచర్‌ను గురువారం స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య చేతులు మీదుగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, లాలి మాస్టారు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల మస్తరు పరిశీలన

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పురపాలక సంఘం పరిధిలో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్సు హాజరు శాతాన్ని పురపాలక సంఘం ఛైర్మన్ మండవ కృష్ణకుమారి గురువారం పరిశీలించారు. పురపాలక సంఘం పరిధిలో ఎంతమంది శానిటేషన్ వర్కర్సు ఉన్నారు, వారిని వార్డుల వారీగా ఎలా కేటాయిస్తున్నారు అనే విషయం ఆరా తీశారు. అలాగే రోజువారీ ఎంతమంది హాజరు అవుతున్నారో వంటి విషయాలపై హాజరు పట్టికను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ కొంగర శ్రీకాంత్, శానిటరీ ఇన్స్పెక్టర్ ఇన్చార్జి గురునాథం తదితరులు పాల్గొన్నారు.

డూలాస్ ట్రస్టు సేవలు అభినందనీయం : సౌమ్య

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ మండలం మునగచర్ల గ్రామం లో డూలాస్ ట్రస్ట్ చైర్మన్ పగిడిపల్లి దేవ సహాయం సహకారంతో 6 వేల మందికి దుస్తులు, 25 మంది దివ్యాంగులకు ట్రై సైకిళ్లను కూటమి నేతలతో కలిసి ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ డూలాస్ ట్రస్ట్ చైర్మన్ పగిడిపల్లి దేవ సహాయం చేస్తున్న సేవా కార్యక్రమాలు నిజంగా అభినందనీయమని తెలిపారు. సమాజ శ్రేయస్సుకై ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్న ట్రస్ట్ వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామని తెలిపారు.

విదేశీ ఉన్నత విద్యకు ఉజ్వల భవిష్యత్తు

- ఎంఎల్‌ఎలు రామ్మోహన్, కృష్ణప్రసాద్
- విజయవాడలో అన్ని అబ్రాడ్ కన్సల్టెన్సీ ప్రారంభం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: విదేశాలకు వెళ్లే విద్యార్థులకు సరైన గైడ్‌లెన్స్ ఇచ్చి వారి ఉజ్వల భవితకు బాటలు వేయాలనే ఉద్దేశంతో విజయవాడలో అన్ని అబ్రాడ్ కన్సల్టెన్సీని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, వసంత కృష్ణప్రసాద్ అన్నారు. పటమటలో ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని వారు ప్రారంభించారు. మరిన్ని బ్రాంచ్ లు ఏర్పాటు చేసే దిశగా అన్ని అబ్రాడ్ ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. విజయవాడ పటమట ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన అన్ని అబ్రాడ్ కన్సల్టెన్సీని ఎమ్మెల్యే లు గద్దె రామ్మోహన్, వసంత కష్ణప్రసాద్, టీడీపీ నాయకులూ గన్నె ప్రసాద్ తదితరులు ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేసి శాస్త్రోక్తంగా పూజలు చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయవాడ ప్రజలకు చేరువగా ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం ముదావహం అన్నారు. ఉన్నత విద్య చదవాలనుకునే వారు విదేశాలు వెళ్లేందుకు ఆసక్తి చూపుతారని అలంటి వారికీ సరైన గైడెన్స్ ఇచ్చే విధంగా కన్సుల్టేన్సీ ఏర్పాటు చేయడం అభినందనీయమని చెప్పారు. మంచి యూనివర్సిటీతో పాటు విద్యార్థులు ఉద్యోగాలు చేసే వీలుగా సూచనలు చేస్తారని పేర్కొన్నారు. ఈ సంస్థ దినదినాభివద్ధి సాధించాలని ఆకాంక్షించారు. త్వరలోనే రెండు శాఖలు ఏర్పాటు చేయాలనీ భావిస్తున్నారని అవి కూడా మంచి అభివద్ధి సాధించాలని అన్నారు. అనంతరం అన్ని ఇనోవేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ కోవెలమూడి శివకృష్ణ మాట్లాడుతూ తమకు హైదరాబాద్ రెండు బ్రాంచ్ లు ఉన్నాయని చెప్పారు. గ్లోబల్ ఇమిగ్రేషన్ వీసా సర్వీస్స్, ఇమిగ్రేషన్‌లో వచ్చే డౌట్స్‌ను కూడా క్లియర్ చేయడం జరుగుతుందన్నారు. ఆన్‌లైన్ మొబైల్ అప్లికేషన్స్ ద్వారా సోలుషన్స్ అందిస్తామని ఇందుకోసం పోడ్ కాస్ట్ ఛానల్ ద్వారా అందచేస్తామని ప్రకటించారు. త్వరలోనే గుంటూరు, విశాఖలో బ్రాంచ్‌లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.డి దారా వివేక్, వైస్ ప్రెసిడెంట్ ఎం.అక్షయ్, కార్పొరేటర్లు చెన్నుపాటి గాంధీ, ముమ్మనేని ప్రసాద్, ప్రాఫిట్ షఉ కంపెనీ అధినేత జి. కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అన్ని అబ్రాడ్ కన్సల్టెన్సీని ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఎలు గద్దె, వసంత

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.